సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 23 సెప్టెంబరు 2024 పేజీలు 8

# వంద రోజులు సుపరిపాలన అందించాం

**జగన్ రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి**

**జగన్‌పై విశ్వాసం కోల్పోయిన వైసిపి నేతలు**

**ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పరిపాలన**

**రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే కూటమి ప్రభుత్వం 100 రోజులు సుపరిపాలన అందించామని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. తూర్పు నాయుడు పాలెంలో జరిగిన స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. వంద రోజుల్లో ఏం చేశారని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. జగన్ రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భారి నుండి రైతులను కాపాడమన్నారు. పింఛన్ వెయ్యి రూపాయలు పెంచడానికి జగన్‌కి ఐదేళ్లు పట్టిందన్నారు. ఒక్క సంతకంతో రూ 3 వేలు పింఛన్ చంద్రబాబు రూ 4 వేలు చేశారన్నారు. వంద రోజుల్లోనే అనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. వరదలో ప్రొక్లెయిన్‌పై

మిగతా 3లో



## స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు

# రాజకీయ జీవితం ఆదర్శం

- తూర్పునాయుడుపాలెంలో ఘనంగా 17వ వర్ధంతి వేడుకలు
- నివాళులర్పించిన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు
- గ్రామంలో మెగా జాబ్ మేళా, మెడికల్ క్యాంపు, అన్నదానం
- రూ.15 లక్షలతో నిర్మించిన ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభం
- రూ.4.50 కోట్లతో విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన
- పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసేలా చర్యలు: మంత్రి గొట్టిపాటి
- పెద్దాయన స్ఫూర్తితో అభివృద్ధి చేస్తా: మంత్రి స్వామి
- తాత ఆశయాలను కొనసాగిస్తాం: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



















టంగుటూరు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి కీ.శే స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 17వ వర్ధతిని పురస్కరించుకొని తుర్పునాయుడుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, నరసరాపుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఒంగోలు, గిద్దలూరు, సర్వేపల్లి, కందుకూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, ముత్తుముల అశోక్ కుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను, మెగా మెడికల్ క్యాంపును, 15 లక్షలతో ఎస్.సి కాలనీలో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ప్రారంభించడంతో పాటు, 4.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా స్వర్గీయ డా. బి.ఆర్.అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు, స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మొక్కలను కూడా నాటారు.

**పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా ఎంపికకు చర్యలు: మంత్రి గొట్టిపాటి**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కీ.శే స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతికి దాదాపు 17 సంవత్సరాల తరువాత కూడా ఇంతపెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు తరలిరావడం ఆయన జిల్లా, కొండపి నియోజక వర్గానికి చేసిన సేవలకు గుర్తింపు అని,

మిగతా 3లో

# తండ్రి, కొడుకును వదిలిపెట్టం

బాలినేని అవినీతి అంతు తేలుస్తాం

నిన్ను పవన్‌కళ్యాణ్ కూడా కాపాడలేడు

జనసేనలోకి చేరకముందే బెదిరింపులు


ఐదేళ్ల వైసిపి పాలనలో ఎన్నో ఇబ్బందులుపడ్డాం

నాపై 32 అక్రమ కేసులు, కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు, కేసులు

ప్రకాశంలో వైసిపిని సర్వనాశం చేశాడు

కూటమి శ్రేణులకు నేను అండగా ఉంటా

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాలినేని శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో ఉన్నా కూడా ఆయన అవినీతి అంతు తేలుస్తాం, తండ్రి కొడుకును వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఒంగోలు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ హెచ్చరించారు. స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సభ కార్యాలయంలో బాలినేనిపై దామచర్ల విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పోరాటం చేశామన్నారు. ఒంగోలులో టీడీపీ శ్రేణులుపై బాలినేని అక్రమ కేసులు పెట్టించారు. నాపై 32 కేసులు పెట్టారు. మా నాయకుడు చంద్రబాబుని కూడా బాలినేని దూషించారు. అధికారం

మిగతా 3లో



## రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం లోని భట్టిప్రోలు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు వేల ఎకరాల పంట నష్టం జరిగిందని,వీటిలో కంద,పసుపు,అరటి, కూరగా యలు, మరియు,వరి పూర్తిగా నీట మునిగి రైతులు నష్టపోయారు.సన్న కారు రైతులు కవులకు వేసి పంటకు సంబంధించిన ఎరువులు వేసి భారీగా నష్టపోయా రన్నారు. వరదలు,వర్షాలు వచ్చి 20 రోజులు గడిచిన ప్రస్తుత ప్రభుత్వం పంట నష్టం గురించి కానీ,విత్తనాల విషయంలో గానీ కాలయాపన చేస్తున్నారని లలిత కుమారి అన్నారు.గత ప్రభుత్వం రైతు భరోసా కౌలు రైతు కార్డు,ఈక్రాప్ చేసుకుని రైతులకు త్వరితగతిన సబ్సిడీ విత్తనాలు అందించే వారన్నారు.వర్షభావానికి గురైతే 15 రోజులు లోపే పంట నష్టం,విత్తనాలు ఇవ్వాల్సింది ఇంతవరకు ఇవ్వలేదని ఆమె అన్నారు.ప్రస్తుత పరిస్థితిలో పంట నష్టం వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు.

## ఏడుకొండలవాడా...! క్షమించు

**- బండ్రెడ్డి రజిని**




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాత బస్టాండ్ సెంటర్ నందు వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం నందు సత్సంగ కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు విశ్వహిందూ పరిషత్ సభ్యులు. గత పాలకుల వికృత పోకడలతో లడ్డూ అపవిత్రమైంది జంతు అవశేషాలతో మాలినమైంది అని అన్నారు విశ్వహిందూ పరిషత్ పట్టణ సభ్యురాలు బండ్రెడ్డి రజిని. లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు వికలమైంది. అపరాధ భావానికి గురైందన్నారు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకం అని చెప్పారు. కలియుగ దైవం బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారంపై ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందే అని అన్నారు. ఈ సందర్భంగా సభ్యులతో కలిసి 108 సార్లు స్వామివారి సహస్రనామం పటించారు.

## కృష్ణ నది వరద బాధితులకు డీబీఆర్‌సీ దాతృత్వం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కృష్ణానది వరదలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఆస్తి నష్టాన్ని చవిచూసిన కొల్లూరు మండలం తోకలవానిపాలెం రావిలంక, చిలుమూరు లంక గ్రామప్రజలకు డిబిఆర్సి ఆపన్న హస్తాన్ని అందించింది.ఆదివారం ఈ గ్రామాలలో 450 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, ఇంటి పైన కప్పుకునే పరదాలు, బకెట్లు, అందజేయడం జరిగింది.

## 'ఇది మంచి ప్రభుత్వం'లో జనసేన



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని 22వ బ్లాక్ నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు సంగటి వెంకటేశ్వర్లు, పగడాల ఆది నారాయణ, టిడిపి నాయకులు ఖాన్, మర్రి కొండలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రజల పక్షాన నిలిచిన ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో ముద్ర వేసుకుందని నోడల్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని బొర్ర వారి పాలెం సచివాలయంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కేశన ముత్యాలమ్మ సోమయ్యలు అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా లక్ష్మణ్ నారాయణ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు సంక్షేమ పంటల సాగుకు ప్రోత్సాహం ప్రభుత్వం ఇస్తుందన్నారు.పంటల దిగుబడి వచ్చిన తదుపరి మార్కెటింగ్ చేసుకొనే అవకాశం కల్పిస్తుందన్నారు. స్థానిక సర్పంచ్ కేశన ముత్యాలమ్మ, సోమయ్యలు మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ నగదు పెంపుతో పాటు 16. 437 టీచర్ పోస్టులు విడుదల చేసినట్లు వివరించారు. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న తరుణంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. టిడిపి నాయకుడు బొర్ర సాంబశివరావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యం ప్రసాద్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రేపల్లె గడ్డను పెనుమూడి కరకట్ట తెగకుండా నిద్ర హారాలు లేకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకున్నారని సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి వీరాస్వామి, వీఆర్వో సుభాని, టిడిపి నాయకులు మట్టా శ్రీనివాసరావు, కృపారావు, రత్నబాబు శ్రీరామ్మూర్తి, సింహ పాల్గొన్నారు.

## శ్రీ బగళాముఖి అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ కమిషనర్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన చందోలు శ్రీ బగళాముఖీ అమ్మవారి ఆలయానికి బాపట్ల మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ విశేషాలు తెలుసుకొని ముందు ముందు అమ్మవారి కార్యక్రమాలలో తాను కూడా భాగస్వామిని కాగలనని తెలియపరిచారు. వారి వెంట ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నెమలికంటి హనుమంతరావు కూడా విచ్చేశారు.వారికి దేవస్థానం వేద ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేష వస్త్రాన్ని చిత్రపటాన్ని బహుకరించామని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి తెలియపరిచారు.

## శ్రీవారి లడ్డును కల్తీ చేసిన జగన్ గ్యాంగ్ కు ఉరిశిక్ష వేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును కలిపి 200 కోట్ల జనాభా ఉన్న హిందువులను, తిరుమల వేంకటేశ్వర స్వామి వారి మీద కుట్రలు చేసిన హిందూ ద్రోహి జగన్ మరియు వారి గ్యాంగ్ కు ఉరిశిక్ష వేయాలని కాపు ఉద్యమనేత వేల్పూరి శ్రీనివాసరావు కోరారు.ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి నాస్తికుడు గా ఉండి టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి,గనుల మాఫియా డాన్ గా ఉన్న టీటీడీ బోర్డు చైర్మన్ సుబ్బారెడ్డి,టీటీడీ ఈఓ అదర్మా రెడ్డి లకు ఉరిశిక్ష అమలు చేయాలని రాష్ట్రపతి,ప్రధాన మంత్రి మోడీ కి విజ్ఞప్తిచేశారు.హిందూ ధర్మ పరిరక్షణ ను అంతం చేయాలని జగన్ డైరక్షన్‌లో కరుణాకర రెడ్డి, సుబ్బారెడ్డి, అదర్మా రెడ్డిలు పాత్ర దారులే అన్నారు. గతంలో సిఎంగా ఉన్న వై ఎస్ రాజశేఖరరెడ్డి 10 లక్షల మంది హిందువులను మత మార్పిడి చేసిన విషయం ఉమ్మడి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. అదే కోవలో తనయుడు జగన్మోహన్ రెడ్డి కూడా అన్య మతస్తులను శ్రీవారి ఆలయంలో నియమించటం ఉద్దేశపూర్వకమేనని శ్రీనివాసరావు అన్నారు.

## నూతన స్నానవాటిక ప్రారంభోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో నున్న హిందూ స్మశాన వాటికలో నూతనంగా నిర్మించిన స్నాన వాటికను ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ స్నాన వాటికను దాత కుందేటి లక్ష్మీనారాయణ ధర్మపత్ని శ్యామలాంబ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీరాములు ధర్మపత్ని- అంకమ్మ నిర్మింపజేశారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హిందువులందరూ హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు.ఈ స్నానవాటిక నిర్మాణానికి రూ 1 లక్ష 25 వేలు ఖర్చు అయిందని,ఇంకా దాతలు ముందుకు వచ్చినట్లయితే మిగిలినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కూడా పూర్తి చేయడానికి వీలవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దహన వాటికను నిర్మింప చేసినటువంటి దాత బొలిశెట్టి శ్రీనివాసరావు,కుందేటి శ్రీనివాసరావు,కుందేటి రమేష్,మద్దుల చంద్రకిషోర్,కుందేటి శ్రీమన్నారాయణ,పసుపులేటి శివరామ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఇరవై ఏళ్ల క్రితం తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ లభ్యం



మార్కాపురం, మేజర్‌న్యూస్: అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను మార్కాపురం పట్టణ ఎస్సై సైదుబాబు పిలిపించారు. 20 ఏళ్ల క్రితం తప్పిపోయిన అతను శ్రీహరి తమ కుమారుడేనని తల్లి సుందర శేషమ్మ తెలిపింది. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా తప్పిపోయిన తమ కుమారుడి ఆచూకీ లభించడంపై ఆనందనం వ్యక్తి చేసి కనిపించిన వెంటనే వదిలేయకుండా వివరాలు తెలుసుకొని సమాచారం ఇచ్చిన ఎస్సై సైదుబాబుకు శేషమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ కార్యకర్తల దాడిలో వైసీపీ కార్యకర్తలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: గత శుక్రవారం పొదిలి పట్టణంలో అధికార తెలుగుదేశం పార్టీ కార్యకర్తల దాడిలో గాయపడిన వైస్సార్సీపీ కార్యకర్తలు షేక్ మాలిక్, షేక్ లాల్ బీ, షేక్ మున్నాలను మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆదివారం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. మీకు అండగా నేనున్నా,అధైర్యపడకండి అధికారం ఉందనే ఉద్దేశ్యంతో టీడీపీ కార్యకర్తలు అన్యాయంగా, దౌర్జన్యంగా దాడులు చేయడం సరికాదు, సమంజసం కాదున్నారు. వెయ్యిస్సార్సీపీ కార్యకర్తలకు నేను అండగా ఉంటాను ఏ ఒక్క కార్యకర్త అధైర్యపడొద్దు, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ అధినేత జగనన్న ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. పార్టీ కార్యకర్తలను ఆదుకుంటామని అన్నా రాంబాబాబు బాధితులకు తెలిపారు.



## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి



పిట్టల వాని పాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఛందోలు గ్రామ శివారు పొలాల్లోని పేకాటాడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించినట్టు చందోలు ఎస్సై ఆర్ స్వామి శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలోని ఛందోలు గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్నారని సమాచారంతో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించగా వారి వద్ద ఉన్న 1500రూ నగదును సీజ్ చేసి ముగ్గురిని జుధారులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఆర్ స్వామి శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాజమ్మ కుటుంబంకు ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం గౌడపాలెం కి చెందిన ఈవూరి రాజిమ్మ మరణించారు. పేరలి నరసయ్య ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాల కృష్ణ మూర్తి సహాయ సహకారంతో మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏవూరి భూపతి రావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చులకు 5000 రూపాయిలు అందజేశారు.ఈ కార్యక్రమం లో కాగిత విజయ రాజు, దేవరంపాటి రాజా , మద్దిబోయిన బుల్లియ్య, జోగి రాజేష్, దాసరి రత్నరాజు, జోగి సురేష్,షేక్ జానీ భాష, షేక్ సుభాని, జోగి ఇశ్రయేలు, ఈవూరి శ్రీను, బలగాని అంకమ్మ ,మిక్కిలి రవి, విక్టర్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో స్కూలుకు దారి గుంతలు పూడ్చివేత



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామంలో పిల్లలు బడికి వెళ్ళే దారిలో సరైన దారి లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు సరి చేయక పోవడంతో పిల్లలు ఇబ్బంది పడుతు న్నారు. కూటమి ప్రభుత్వంలో ఎన్నికైనటువంటి స్కూలు చైర్మన్లు ఇద్దరు కలిసి వారి సొంత నిధులతో ఖర్చుపెట్టి ఆ రోడ్డు నిర్మాణం చేశారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ సంపత్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ స్కూల్ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వర్లు వారి సొంత నిధులతో బడికి వెళ్లే పిల్లలకి దారి బాగు చేశారు. గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## తండ్రి, కొడుకును వదిలిపెట్టం

**మొదటి పేజీ తరువాయి** పోయి 100 రోజులు గడవకముందే బాలినేని పార్టీ మారుతున్నారు. ప్రకాశం జిల్లాలో వైసీపీని బాలినేని సర్వనాశనం చేశాడు. జనసేనలో చేరకముందే బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఏ పార్టీలోకి వెళ్ళినా కేసుల్లో నుండి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కొడుకు తప్పించుకో లేరని దామచర్ల హెచ్చరించారు. గత ఐదేళ్లలో బాలినేని చేసిన అక్రమాలను బయటకు తీస్తామన్నారు. బాలినేని చేసిన అక్రమాల నుంచి పవన్‌కళ్యాణ్ కూడా కాపాడలేరని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కష్టపడి పని చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులందరికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీలు మారే పరిస్థితి వస్తే మేము రాజకీయాలు కూడా మానుకుంటామని అన్నారు.

## వంద రోజులు సుపరిపాలన అందించాం

**మొదటి పేజీ తరువాయి** 24 కిలోమీటర్లు చంద్రబాబులా తిరిగిన ముఖ్య మంత్రి దేశ చరిత్రలో లేరు. జగన్ ఓట్లు వేసిన వరకు జనంలో ఉన్నాడు. ఓట్లు వేసిన తరువాత జగన్ కోటకే పరిమితమయ్యాడు. అందుకే ప్రజలు ఆయన్ని శాశ్వితంగా ఇంటికి పరిమితం చేశారు. జగన్‌పై వైసీపీ నాయకులకు విశ్వాసం కోల్పోయారు. ప్రతిపక్ష పార్టీ హెూదా కూడా జగన్‌కి దక్కలేదన్నారు. అందుకే వైసీపీ నాయకులు కూడా జగన్‌ని వదిలిపెట్టి వెళు న్నారు. గత ఐదేళ్లు ఎంత పనికి మాలిన వ్యక్తిని ఎన్నుకున్నామో ప్రజలు అర్థం చేసుకున్నారు. వైసీపీ అవినీతిలో మునిగిపోయిన పార్టీ అన్నారు. పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. అందుకే కల్తీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారన్నారు.

## వైసిపిని శాశ్వతంగా తరిమేయాలి: మంత్రి డాక్టర్ స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని శాశ్వతంగా తరిమికొట్టాలని రాష్ట్ర మంత్రి డా. శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం తూర్పునాయుడు పాలెంలో జరిగిన స్వర్గీయ దామచర్ల ఆంజనే యులు వర్థంతి సభలో మంత్రి స్వామి వైసిపిపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ నాయకుల్ని ప్రజలు తన్ని తరిమేసినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. వైసీపీని శాశ్వితంగా తన్ని తరిమేయాలని సూచించారు. వైసీపీ నాయకులు వెంకటేశ్వరస్వామి లడ్డుని కూడా దుర్వినియోగం చేశారు. దొంగే దొంగ అన్న విధంగా చంద్రబాబుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. 100 రోజుల్లోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కుతుంది. మహిళలకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం ప్రవేశపెడుతున్నామన్నారు. మహిళలకు నెలకు ఇస్తామని చెప్పిన రూ 1500 ఈ ఆర్థిక సంవత్సరంలో ఇస్తామని మంత్రి స్వామి వెల్లడించారు.

# మారని వెలుగు - డిఆర్‌డిఏ పనితీరు

**ప్రభుత్వం మారినా వెలుగు కార్యాలయ తీరు మారదా - వైయస్సార్ కెపి - డిఆర్డిఏ పేరుతోనే స్టాంపు వినియోగం**

**కూటమి వచ్చి వంద రోజులు గడిచిన మారని వెలుగు - వెలుగు ఏపిఎం పేరుతో స్టాంపు చూస్తే పనితీరు తెలుస్తుంది**

పామూరు, మేజర్ న్యూస్ : టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటిన వెలుగు కార్యాలయంలో వైయస్సార్ కెపి ఏడిఆర్డిఏ పేరుతోనే స్టాంపు తంబు ఇంకా వాడుతున్నారంటే వెలుగు కార్యాలయం పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. రాష్ట్రంలో ఇది మంచి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఉత్సవాలు జరుగుతుంటే క్షేత్రస్థాయిలో వెలుగు కార్యాలయంలో పని తీరు మాత్రం మారలేదు. గత ప్రభుత్వంలో వైయస్సార్ కెపి పదం పేరుతో నడిచింది. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా అదే పేరుతో ఉన్న స్టాంపు ముద్రను




వాడటం పట్ల ప్రజానీకం విస్తుపోతున్నారు. జిల్లా డుమా డిఆర్డిఏ క్రాంతి పథకం పర్యవేక్షిస్తున్న అధి కార యంత్రాంగం చర్యలు తీసుకొని పామూరు




మండల వెలుగు కార్యాలయ అధికారుల పని తీరు మార్చి చర్యలు తీసుకుంటారో లేకపోతే వైయస్సార్‌కెపి ముద్రను ఉపయోగిస్తూ ఆ పార్టీకి విధేయులుగా ఉంటారో వేచి చూడాల్సిందే.

## మేకల అచ్చమ్మకు ప్రముఖులు ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : హైకోర్టు న్యాయవాది మేకల రామ్మూర్తి తల్లి మేకల అచ్చుమ్మ దశదిన కర్మలో ప్రముఖులు పాల్గొని ఘన నివాళులర్పించారు. హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు హాజరైయ్యారు. మేకల అచ్చుమ్మ చిత్ర పటానికి పూలదండ వేసి ఘన నివాళు లర్పించారు. ముందుగా మేకల రామ్మూర్తి జడ్జీకి ఘన స్వాగతం పలికారు. సాయంత్రం నగరంలోని మనోవికాస కేంద్రంలో అన్నదానం చేపట్టారు. ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ పర్యవేక్షణలో చేపట్టిన అన్నదానాన్ని మేకల రామ్మూర్తి, ఆయన సతీమణి మేకల పద్మాంజలి పాల్గొని ప్రారంభించారు. మా తల్లి మాపై చూసిన ప్రేమ, మంచి మార్గం నేడు మమ్మల్ని సమాజంలో ఈ స్థాయిలో నిలబెట్టాయన్నారు. మా నుండి దూరమైనా మీ జ్ఞాపకాలు వెల్లప్పుడూ మాతోనే ఉంటాయని తల్లితో ఉన్న అనుబంధాన్ని కుమారుడు మేకల రామ్మూర్తి నెమరవేసుకున్నారు.

## వైద్య ఖర్చులకు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీలు ఆర్థిక సహాయం

ఒంగోలు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలుపాలైన వెల్పూరి వెంకటేశ్వరరావు కుమారునికి 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీలు ఆర్థిక చేయూతను అందించారు. డివిజన్ పరిధిలోని రాజాపానగల్ రోడ్డు 8 లైన్‌లోని నివాసానికి వెళ్లి రూ 3 వేలు ఆర్థిక సహాయం చేశారు. శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాలతో బాధిత కుటుంబానికి తమ వంతు ఆర్థిక చేయూతను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చారి, గుంజి విజయలక్ష్మి, డీలక్స్ మస్తాన్, సయ్యద్ రబ్బాని, పల్లపు సుమంత్, షేక్ మస్తాన్ వలి, కళ్యాణ్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్స్‌కు కౌన్సిలింగ్

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో ఉన్న రౌడీషీటర్స్ ను పోలీస్ స్టేషన్కు పిలిచి ఆదివారం ఎస్.ఐ.శివరామయ్య కౌన్సిలింగ్ ఇచ్చారు.మండల పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్ అన్నంగి చెందిన కుంచాల నవీన్,వెల్లంపల్లికి చెందిన ఫిరంగుల సుందర్, మద్దిపాడుకు చెందిన గడ్డల గణేష్, పెద్ద కొత్తపల్లి శివారు మారెళ్ళ గుంటపాలెంనకు చెందిన మందా చిన్నాలను పోలీస్ స్టేషన్ పిలిపించుకొని గ్రామాలలో ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని హెచ్చరించారు.








# స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు రాజకీయ జీవితం ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి** ప్రజల మనస్సుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు అన్నారు. వారి వర్థంతి సందర్భంగా మెగా జాబ్ మేళా, మెగా మెడికల్ క్యాంప్, అన్నదానం వంటి చాలా మంచి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మంత్రిగా తొలి సంతకం ఈ గ్రామంలో సబ్ స్టేషన్ మంజూరుపై పెట్టడం జరిగిందని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ పథకం అమలుకు సంబంధించి తుర్పునాయుడుపాలెం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

### పెద్దాయన స్ఫూర్తితో కొండెపిని అభివృద్ధి చేస్తా: మంత్రి స్వామి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఈ గ్రామంలో పుట్టి రైతు కుటుంబం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు మంత్రిగా ఎనలేని సేవ చేసినటు వంటి వ్యక్తి కీ.శే స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 17వ వర్ధంతి సందర్భంగా మల్లవరప్పాడు గ్రామంలో కీ.శే స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలను ఆవిష్కరించుకోవడం సంతోషమన్నారు. ఆయన స్ఫూర్తితో కొండపి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఈ గ్రామంలో 60 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లను ప్రారంభించుకోవడం జరిగిందని, అలాగే 4.50 కోట్ల రూపాయలతో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు.

### దామచర్ల కుటుంబంతో విడదీయలేని అనుబంధం: ఎంపి మాగుంట

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దామచర్ల కుటుంబాలకు, మాగుంట కుటుంబాలను మంచి అనుబంధం వుందని, కీ.శే స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 17వ వర్ధంతికి కూడా ఇంత పెద్ద ఎత్తున ప్రజలు, వారి అభిమానులు రావడం వారి వ్యక్తిత్వం, మంచి తనానికి నిదర్శనం, వారి ఆశయాలను వారి మనవళ్ళు దామచర్ల జనార్ధన్ రావు, దామచర్ల సత్య కొనసాగిస్తూ ఈ రోజు మెగా జాబ్ మేళా, మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ కీ.శే స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వివిధ పదవులతో పాటు మంత్రిగా ఆయన చేసిన పనులు, సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో జిల్లా కు మంచి జరిగిందని, వెనుకబడిన జిల్లాగా ప్రకాశం జిల్లాను ప్రకటించడం వలన జిల్లా మరింతగా అబివృద్ది చెందే అవకాశం ఉందన్నారు.

### తాత ఆశయాలను కొనసాగిస్తాం : ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలు గుర్తుపెట్టుకునేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు, వారిని ఆదర్శంగా తీసుకొని మేము కూడా మచ్చలేని కుటుంబంగా ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్ళేలా తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కందుకూరు, పర్చూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, ఏలూరు సాంబశివరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మాజీ ఎమ్మెల్యేలు దివి శివరామ్, పోతుల రామారావు, వై.పాలెం, దర్శి నియోజక వర్గాల ఇంచార్జీలు గుడూరి ఎరిక్షన్ బాబు, డాక్టర్ శ్రీలక్ష్మి తదితరులు ప్రసంగించారు. తొలుత మల్లవరప్పాడులో నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులుల విగ్రహాలను రాష్ట్ర మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఒంగోలు నగర మేయర్ సుజాత, దామచర్ల సత్య తదితరులు ఆవిష్కరించారు.

## సీఎం రిలీఫ్‌కి డ్వాక్రా సంఘాలు రూ.90వేలు చెక్కు అందజేత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల విజయవాడ నగరంలో వరదభాదితుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి మండల పొదుపు గ్రూపు సంఘాల సభ్యులు రూ.90వేలు చెక్కును ఆదివారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి ఏపియం విద్యాసాగర్, వెలుగు సిబ్బంది అందజేశారు. ఆదివారం రేగులచెలక గ్రామంలో జరిగిన ఇదిమంచిప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేకు చెక్కును అందజేయగా వెలుగు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు 15వేలు విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణంలోని పెద్ద కూరగాయల మార్కెట్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటిన్ నిర్వహణకు తమ వంతు సహకారంగా రూ.15వేలు అక్షరాల పదిహేను వేల రూపాయలు ఎమ్మెల్యేకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా హుస్సేన్, యాసం రాముడు, షేక్ రసూల్, అనప శ్రీను, సుభాని, లక్ష్మి, సావిత్రమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ఈపురుపాలెం గ్రామం నందు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, సీనియర్ నాయకురాలు సజ్జ హేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజల దగ్గర నుండి వినతి పత్రాలు తీసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత 'ఇది మంచి ప్రభుత్వం' అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు 'మెగాడీఎస్సీ' ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుం దన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నా యని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులము కాదు ప్రజల సేవకులం

## ఎమ్మెల్యే ఆనందబాబు





వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో తామంతా ప్రజా సేవకులుగా పనిచేస్తున్నామే తప్ప గత ప్రభుత్వంలో మాదిరిగా ప్రజలపై పెత్తనం చేయడం లేదని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు."ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని చావలి గ్రామంలో ఆనందబాబు పర్యటించారు. ముందుగా గ్రామంలోని శ్రీవాలేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలన గురించి అడిగి తెలుసుకున్నారు.వారి ఇళ్లకు 'ఇది మంచి ప్రభుత్వం"లోగోను అంటించారు. అనంతరం కళ్యాణ మండపంలో గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో గడచిన వందరోజుల పాలనలో కూటమి ప్రభుత్వం వెయ్యి అడుగులు ముందుకు నడిచి ప్రజలకు మేలు జరిగిందని విశ్వసిస్తున్నారని గుర్తు చేశారు.అరాచక పాలన నుంచి బయటపడ్డామన్న ఆనందంతో ప్రజలు ఉన్నారన్నారు.గత ఐదేళ్ల అరాచక పాలన కు ప్రజలు విసుకు చెంది కూటమి ప్రభుత్వానికి అధికారం అందించారన్నారు, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.గడచిన వంద రోజుల పాలనలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్ ను రూ 4 వేలకు పెంచి ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ఆ రోజు నుంచి కలిపి రూ 7వేలు అందించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని పప్పులు ఊపులు నెట్టారని అటువంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసేందుకు చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై. పిచ్చిరెడ్డి, తహసిల్దారు ప్రమీల, ఇంచార్జ్ ఎంపీడీవో అనురాధ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త పూసా రాజేష్,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,మాజీ ఎంపీపీ దండే వెంకట సుబ్బారావు,మైనేని మురళీకృష్ణ, ఎంపీటీసీ గాజుల నగేష్, ఉప సర్పంచ్ చినపద్దయ్య, టిడిపి నాయకులు గోపాలం సుబ్బారావు,పట్టెల దా శరధి,గాజుల కృష్ణమూర్తి,శివలింగ ప్రసాద్,లంకోజ మల్లేశ్వరరావు, ఉక్కుర్తి నాగయ్య,దాది లక్ష్మణరావు, దాసరి శ్రీనివాసరావు వివిధశాఖల అధికారులు టిడిపి నాయకులు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 24 లంక గ్రామాల ప్రజలు పూర్తిగా నష్టపోయారు

## కలెక్టర్ మురళి






బాపట్ల మేజర్ న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద విపత్తునకు జలదిగ్బంధంలో చిక్కుకున్న కుటుంబాలన్నింటిని పక్కాగా సర్వే చేశామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వరద విపత్తునకు గురైన ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ శాఖ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియ ఆదివారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో నష్టం జరిగిన పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల వద్ద అర్హుల జాబితా నోటీసు బోర్డుల్లో ప్రచురించాలన్నారు. సర్వేలో నమోదు కాని వారు తమ సమస్యలపై ఫిర్యాదులు చేసుకోవడానికి సచివాలయంలో లాగిన్ ఇస్తామని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన బాపట్ల జిల్లాలోని 24 లంక గ్రామాల ప్రజలకు పూర్తిగా నష్టం వాటిల్లిందని సిసోడియాకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివరించారు. గ్రామాలన్నీ జలదిగ్బంధంలో ఉండగా తదుపరి సహాయక చర్యలు చేపట్టామన్నారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి పక్కాగా సర్వే నిర్వహించాయన్నారు. 499 మంది లబ్ధిదారుల ఈకేవైసీ ప్రక్రియ మిగిలిపోయిందన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తడంతో 200 మంది వివరాలు సర్వే యాప్ లోనే సూపర్వైజర్ లాగిన్ లో ఉండిపోయాయని చెప్పారు. మరో 250 మంది వివరాలకు సర్వే చేసిన వారి ఐడి నెంబర్ చూపడం లేదన్నారు. 490 చిన్న చిన్న సమస్యలు తలెత్తయని వాటి పరిష్కారానికి అనుమతి ఇవ్వాలన్నారు. వరద నష్టపరిహారానికి అర్హులైన వారి జాబితా సచివాలయాల వద్ద ప్రకటిస్తామన్నారు. సామాజిక తనిఖీ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏదైనా సమస్యలు ఉండే లంక గ్రామాలలోని ప్రజలు ఫిర్యాదులు చేసుకోవడానికి సచివాలయాలకు లాగిన్ కేటాయించాలన్నారు. ప్రజలు ఎవరైనా ఆన్ లైన్ లో తమ పేర్లు చూసుకోవడానికి పబ్లిక్ డొమైన్ లో వివరాలను నిక్షిప్తం చేస్తామన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,జలవనరులు,వ్యవసాయ,మత్స్యశాఖ అధికారులు మల్లికార్జున, రామకృష్ణ,, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్వర్గీయ మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 17వ వర్ధంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఈ వేడుకలు మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కామేపల్లిలో దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ దామ చర్ల ఆంజనేయులు హయాంలో కొండెపి నియో జవర్గం అభివృద్ధికి ముందు అడుగులో ఉండేది అన్నారు. తర్వాత 2014లో టిడిపి అధికారం వచ్చిన తర్వాత అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి కొండెపి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించ చడం జరిగిందన్నారు. 2019లో కొండెపి నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధి చోటు చేసుకోలేదని మరోసారి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.పెదబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరు రాంబాబు, పి.కోటేశ్వరరావు, కొమ్మలపాటి కృష్ణ, పి.నాగేశ్వరరావు, శేషయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, సోమయ్య శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు ఈ తనిఖీలు: జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో సెప్టెంబర్ 21న శనివారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని రెస్టారెంట్లు, డాబాలు, హోటల్లు, లాడ్జ్ లు, రిసార్ట్ లలో ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను గుర్తించి అడ్డుకట్ట వేయడమే ముఖ్య ఉద్దేశంతో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి వారి గుర్తింపు పత్రాలు పరిశీలించారు.ఎస్పి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు, నేరస్థులను గుర్తించేందుకు, అక్రమ మద్యం విక్రయాలను నిరోధించేందుకు, అనుమతి లేని ప్రదేశాలలో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కరంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకునేందుకు శనివారం రాత్రి జిల్లా లోని రెస్టారెంట్లు, డాబాలు, హోటల్లు, లాడ్జ్ లు, రిసార్ట్ లను పోలీసు అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించామన్నారు. ఫ్యామిలీ రెస్టారెంట్లు, డాబాలు, హోటల్లు నిర్వాహకులు అక్రమంగా మద్యం నిల్వ చేసిన, విక్రయించిన, మద్యం సేవించడానికి అవకాశం కల్పించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు. హోటల్లు, లాడ్జ్ లు, రిసార్ట్ లలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా వాటి నిర్వహకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బస చేసే వారి యొక్క పూర్తి వివరాలను రిజిస్టర్ లో సక్రమంగా నమోదు చేసుకోవాలన్నారు. వారు ఏ కారణంచేత వచ్చి ఉంటున్నారు? ఎన్ని రోజులు ఉంటారు? ఎక్కడి నుండి వచ్చారు అను వివరాలు తెలుసుకొని గుర్తింపు పత్రాలు పరిశీలించాలన్నారు. బస చేసిన వారి కదలికల పై అనుమానం తలెత్తిన, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉన్నా సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు ఎవరైనా ఆ సాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఈ తరహా తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. తనిఖీలు నిర్వహించే సమయంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## వరద బాధితులకు ఆర్థిక సాయం



దర్శి, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు దివ్యాంగుల రాష్ట్ర సెక్రటరీ సందు వెంకటరావు ఆర్థిక సహాయంను అందచేశారు. మంగళగిరిలో గల టిడిపి కేంద్ర ప్రధాన కార్యాలయంలో దివ్యాంగుల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సందు వెంకటరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వరద బాధితుల సహాయార్థం గాను 10వేలు రూపాయలను అందచేశారు. వరద బాధితులకు వికలాంగులు సహాయం చేయడం చాలా సంతోషమని వెంకట్రావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు, దర్శి నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు పూసల ఓబయ్య పాల్గొన్నారు.

## దసరా పోస్టర్ ఆవిష్కరించిన గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దసరా శరవన్నరాత్రులు పోస్టర్‌ను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆవిష్కరించారు. మండలంలోని ఈదర గ్రామంలో కొలువైన శ్రీ అష్టపద్మాల అంకమ్మ తల్లి దేవస్థానం దసరా శరన్నావ రాత్రి మహోత్సవ వేడుకల పోస్టర్‌ని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, మండల పార్టీ అధ్యక్షులు కొర్రపాటి శ్రీను, మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కెల్లంపల్లి ఈదర, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచా మృత ఫలాభిషేకం పూజలు దేవస్థానం ప్రధాన అర్చకులు యం. సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అర్చకబృందం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఇతరదేవతామూ ర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో విశేషాలంకరణ చేసి పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవ స్థానం ఆవరణలోని గోశాలలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో స్వామివారికి మేళతాళాలు భక్తుల నామస్మ రణలతో మహానైవేద్యం సమర్పించి అనంతరం పూజలు చేసి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసా దాలు అందజే శారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్మినేని చిన ఆదినారాయణ, కె.వెంకటరావు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటి పర్యటనను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని వెలిగండ్లలో సోమవారం నూతనంగానే నిర్మించిన భవనాలను ప్రారంభించుటకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభోత్సవ నేపథ్యంలో ఆయా పనులను ఆదివారం స్థానిక శాసన సభ్యులు నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మండల కేంద్రం వెల్లిగండ్లలో 43 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయము 23 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం



మండల కేంద్రంలోని అంతర్గత రోడ్ల 64 లక్షలు సిసి రోడ్లను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే సచివాలయం దగ్గర నూతనంగా నిర్మించిన శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండున్నర లక్షతో నిర్మించిన బస్సులను ప్రారంభిస్తారు. అనంతరం నాగిరెడ్డి పల్లెలో నూతనంగా ఈ మోడల్ చేసిన ఆసుపత్రిని ప్రారంభిస్తారు. కనుక మండలములోని తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు కేల ఇంద్ర భూపాల్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి, తెలుగుదేశం నాయకులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ డివిజన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' ప్రచారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 10వ డివిజన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం', స్వచ్ఛ హి 'సేవ' కార్యక్రమాల్లో భాగంగా జరుగుతున్న వార్డ్ సభలలో నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ వార్డ్ సభలో కమీషనర్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 20న ప్రారంభమైన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఈనెల 26వ తేది వరకు జరుగుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురించి సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అందరు తమ పరిధిలో గల ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వారికీ వివరి ంచి పంప్లెట్స్‌ని వారికీ ఇచ్చి ప్రభుత్వం వారు ఇచ్చిన స్టికర్‌ని వారి ఇంటి గోడ మీద వారి అనుమతితో అంటించవలసిందిగా తెలిపారు. అలానే స్వచ్ఛ హి సేవ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛత ఆవశ్యకతను వివరించాలి అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో భాగం గా ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డా. కే.వెంక టేశ్వర రావు, 10వ డివిజన్ కార్పొరేటర్ నరసయ్య, 10వ డివిజన్ తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు వీరగంధం శ్రీను, తెలుగు దేశం పార్టీ ఇతర నాయ కులు, కొప్పోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్వామి చైర్మన్‌ను కలిసిన పువ్వాడి



పామూరు, మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారా యణస్వామి దేవస్థాన కమిటీ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణను టిడిపి పామూరు మం డల సీనియర్ నాయకులు పువ్వా డి వెంకటేశ్వర్లు (బిల్డర్) కలిశారు. ఆదివారం మిట్ట పాలెంలోని వెలసి ఉన్న నారాయణస్వామి దేవ స్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాలువా లతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసా దాలు అందజేశారు.

# అట్టహాసంగా ముగిసిన నియోజకవర్గ యస్‌జియఫ్‌ఐ క్రీడలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అట్టహసంగా ముగిసిన గిద్దలూరు నియోజకవర్గం యస్‌జియఫ్‌ఐ క్రీడలు గత రెండు రోజులుగా జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో గిద్దలూరు నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.అనురాధ, కో ఆర్డినేటర్‌లు స్వర్ణ శ్రీనివాస రెడ్డి, గుర్రం శోభన్ బాబు క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. నిన్నటి రోజున ఆరు మండలాలకు సంబంధించిన అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, షటిల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, యోగ అంశాలలో పోటీలు జరిగాయి. అండర్14 చెస్ బాలుర విభాగంలో ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ గిద్దలూరు చెందిన జి.కార్తీక్, అండర్ 17 చెస్ బాలుర విభాగంలో బేస్తవారిపేటకు చెందిన వై.ఆదికేశవ గెలుపొందారు. అండర్ 14 బాయ్స్ వాలీబాల్, విన్నర్స్ కొమరోలు మండలం రన్నర్స్ గిద్దలూరు మండలం. అండర్ 17 వాలీబాల్ విన్నర్స్ కొమరోలు మండలం. రన్నర్స్ గిద్దలూరు మండలం. అండర్ 14 బాయ్స్ కోకో విన్నర్స్, ఏపీ టీడబ్ల్యూ ఆర్‌ఎస్ గిద్దలూరు, రన్నర్స్ బి.పేట మండలం, అండర్ 17 బాయ్స్ కోకో విన్నర్స్ ఏపీ టిడబ్ల్యూఆర్‌ఎస్ గిద్దలూరు, రన్నర్స్ బి.పేట మండలం, అండర్ 14 బాయ్స్ కబడ్డీ విన్నర్స్ గిద్దలూ రు మండలం, అండర్ 17 బాయ్స్ కబడ్డీ విన్నర్స్, రాచర్ల మండలం, అండర్ 14 బాయ్స్ యోగాలో ఎస్కే తోయబ్‌జి.హరిప్రసాద్, డి.సతీష్ నాయక్, జై మైకేల్ సిల్వెస్టర్ ఐ.ధనుష్, అండర్ 17 బాయ్స్ యోగాలో ఏం.తిమోతి, వివిఋషి, ఎస్.కె సయ్యద్ బాషా, పి.రవి కిరణ్, ఎస్కే సయ్యద్ మియా, ఎస్.చిన్న వెంకటేష్‌లు గెలుపొందారు. అండర్ 14 బాయ్స్ షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ విన్నర్స్ బి.పేట మండలం, అండర్ 17 బాయ్స్ డబుల్స్ బిపేట మండల బాలికల విభాగం, చెస్ అండర్ 14లో విన్నర్స్ వై.షణ్ముఖి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల గిద్దలూరు, అండర్ 17 చెస్ విన్నర్స్ ఎస్.ఇందు ఎపిటి డబ్ల్యుఆర్‌ఎస్ గిద్దలూరు, షటిల్ బ్యాడ్మింటన్ అండర్ 14 విన్నర్స్ కంభం మండలం, అండర్ 17 విన్నర్స్ బి.పేట మండలం, అండర్ 14 యోగాలో కే.చందన, కేజీబీవీ రాచర్ల, ఎస్.కె సమ్రీన్, జడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్ కంభం, బి.రణవి కేజీబీవీ రాచర్ల, జి.అఖిల జిహెచ్‌ఎస్ కొమ రోలు ఎస్.అఖిల, ఏపీటిడబ్ల్యూఆర్‌ఎస్ గిద్దలూరు. అండర్ 17 యోగాలో డి.నైనా సుభాషిని, స్పందనస్కూల్ రాచర్ల, బి.దేవిప్రియ, జిహెచ్‌ఎస్ కొమరోలు, పి.జోష్ణవి, కేజీబీవీ రాచర్ల, కె.ఓంకీర్తి కేజీబీవీ రాచర్ల, బి.నాగశ్వేత జడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్ గిద్దలూరు. అండర్ 17 కబడ్డీ గర్ల్స్ విన్నర్స్ రాచర్ల మండలం, రన్నర్స్ గిద్దలూరు మండలం. అండర్ 14 గర్ల్స్ కబడ్డీ విన్నర్స్ గిద్దలూరు మండలం, రన్నర్స్ కంభం మండలం ట్రాక్ అండ్ ఫీల్డ్ అండర్17 బాలికల విభాగం 100 మీటర్స్ పి.రోజా రాణి డి.ప్రేక్షిత 200 మీటర్లు పి. రోజా రాణి, జి.నీరజ 400 మీటర్లు జీ.నీరజ, ఏవి నాగేశ్వరి 800 మీటర్లు అక్షయ, డి.నాగలక్ష్మి 1500 మీటర్లు డి.నాగలక్ష్మి, పీవీ అలేఖ్య, హేమర్ త్రో కే.హరిణి, కే.హర్షిత, షాట్ పుట్ ఐ.వైష్ణవి, ఎస్.కవిత లాంగ్ జంప్ పి.రోజా రాణి, ఏ.అపర్ణ, ట్రిపుల్ జంప్ డి.ప్రేక్షిత, ఐ.జనప్రియ డిస్కస్రో బి.దీప్తి, జి.షీబా, జావలిన్ త్రో డి.నాగలక్ష్మి, డి.మేఘన, అండర్ 14 బాలికల విభాగం 100 మీటర్స్ ఎంవి అనుప్రియ, ఆర్.ఎ.సీత 200 మీటర్స్ ఎంవి అనుప్రియ, వై.రజిని 400 మీటర్స్ పి.కళ్యాణి, పి.రమ్యశ్రీ 600 మీటర్స్ వై.రజిని, టి రేణుక, షాట్ పుట్ డివి మల్లీశ్వరి, ఎన్‌వి రూబిత లాంగ్ జంప్ ఎం.అనుప్రియ, పి.ఆయేషా సిద్ధికి, డిస్క్ త్రో టి.రేణుక, ఎన్.అమూల్య గెలుపొందారు.

# సూర్యలంక నిద్ర గన్నేరు చెట్టు కింద హత్యను ఛేదించిన పోలీస్‌లు

బాపట్ల, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 16న సాయంత్రం ఐదు గంటలకు బాపట్ల మండలం సూర్యలంక గ్రామ శివారు నందు చెప్తా సమీపాన నిద్ర గన్నేరు చెట్టు వద్ద బాపట్ల పట్టణం కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ లో నివాసం ఉంటున్న బాచు ఏసుబాబు (45) వృత్తి రీత్యా బాపట్ల పరిసర ప్రాంత గ్రామాలలో ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ డబ్బు వసూళ్లకు చేతి కింద ఆదర్శనగర్ కు చెందిన కొక్కిలిగడ్డ చంద్రశేఖర్( 24) అలియాస్ చిన్ను ని నెలరోజుల క్రిందట గుమస్తాగా నియమించుకున్నాడు. సుమారు వారం రోజులు నుండి ముద్దాయి అయిన కొక్కిలిగడ్డ చంద్ర శేఖర్ ఏ చిన్ను ఫైనాన్సు డబ్బులు వసులు చేసి లెక్కలు సరిగా చెప్పకుండా, వేదిస్తున్నట్లు, అదే విషయం మృతుడు తన భార్యకి కూడా చెప్పినట్లు, ది 16.09.2024వ తేదిన సాయంత్రం 4.00 గంటలకు కొక్కిలిగడ్డ చంద్ర శేఖర్ ఏ చిన్ను ఫైనాన్సు డబ్బులు వసూలు చేయడానికి రమ్మని ఫోన్ చేసి పిలవగా, మృతుడు తన భార్య కి తెలియపరిచి కొక్కిలిగడ్డ చంద్ర శేఖర్ ఏ



చిన్ను దగ్గరకి వెళ్ళినట్లు, తరువాత సుమారు 5.50 గంటలకు గోవర్ధన్ అనే వ్యక్తి మృతుడు భార్య కి ఫోన్ చేసి, మృతుడు మెడ పైన గాయం తో బండి పైన సూర్యలంక గ్రామం నకు వచ్చి, దోమ వెంకటరావు అనే అతని కిరణా షాప్ వద్ద పడిపోయి తనని కొక్కిలిగడ్డ చంద్ర శేఖర్ ఏ చిన్ను అనే వ్యక్తి ఫైనాన్సు డబ్బులు విషయం లో గొడవపడి చంపాలనే ఉద్దేశంతో కత్తితో పొడిచినట్లు తెలిపి చనిపోయాడని చెప్పినట్లు, మృతుని భార్య పొలిసు స్టేషన్ కి వచ్చి ఇచ్చిన రిపోర్ట్ గాను బాపట్ల రూరల్ పోలీసు స్టేషన్ నందు క్లైమ్ నెంబర్ 149/2024 అండర్ సెక్షన్ 103(1) బి ఎన్ ఎస్ గా నమోదు చేశారు. హత్య జరిగిన వారం రోజులకు సెప్టెంబర్ 22 వ తేదిన సాయంత్రం మధ్య వర్తుల సమక్షంలో నిందితుదిని పందెంకోడి రెస్టారెంట్ సమీపంలో బాపట్ల సూర్యలంక రోడ్ వద్ద బాపట్ల రూరల్ సిఐ కే . గంగాధర్ వారి సిబ్బంది సహాయం తో అరెస్టు చేసినారు.కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి భౌతిక సాక్ష్యాధారాలను, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సేకరించిన ఆధారాలు ఒకదానికొకటి క్రోడీకరించుకొని సంబంధిత న్యాయస్థానంలో ముద్దాయిల పై చార్జి షీట్ దాఖలు చేసి న్యాయస్థాన ంలో ముద్దాయిలకి కఠిన మైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని డిఎస్పీ జి రామాంజనే యులు తెలి పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసు ఛేదనలో విశిష్ట కృషి చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ ని, బాపట్ల, డిఎస్పీ జి రామాం జనేయులు, బాపట్ల రూరల్ సిఐ కే .గంగాధర్ లను, బాపట్ల రూరల్ స్టాఫ్ లను అభినందించారు.

## గుంటిగంగలో భక్తుల కోలాహలం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగ సన్నిధిలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. గంగా భవానీ అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి మెట్ల బాలరాజు, అమ్మ వారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఎన్.కామేశ్వర శర్మ,ప్రకాశరావు శర్మ అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ పి.కార్తీక్, ఛైర్మన్ కొసన గురుబ్రహ్మం, ఆర్‌ఏ కోట శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

## మొక్కలు నాటిన బీజేపీ నాయకులు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం ఈ నెల 17వ తేది నుండి వచ్చే నెల 2 తేదీ వరకు సేవా కార్యక్రమాలు (సేవా పక్వడ్) జాతీయ, రాష్ట్ర జిల్లా పార్టీల పిలుపు మేరకు గిద్దలూరు మండలము ముండ్లపాడు గ్రామంలో ఉన్న గంజి వీర భద్రయ్య ఎయిడెడ్ జూనియర్ కాలేజీలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పర్యావరణ సమతుల్యం, గ్రీనరీ, కాలుష్య నివారణ, సకాలంలో వర్షాలు కురవాలని, తాగు సాగు నీటికి ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్లా, యువ నాయకులు కె.కృష్ణ పాల్గొనడం జరిగింది.

## నూతన సీఐ మల్లికార్జునను కలిసిన నూర్‌బాషా నాయకులు




కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సిఐ కార్యాలయంలో ఆదివారం సీఐ కె.మల్లికార్జునను మర్యాదపూర్వకంగా కలిసిన నూర్‌బాషా నాయకులు, సీఐనీ కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీ.ఖాదర్ వలీ, ఖాదర్ హుస్సేన్, జిలాని, అలీషా, హబీబుల్లా, న్యామతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల నాయకులు ఆందోళన



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని గడియార స్థంభం సెంటర్ వద్ద దళిత సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను ఉండి టిడిపి ఎమ్మెల్యే రాఘురామకృష్ణం రాజు అవమానపరచడంతో రాఘు రామకృష్ణం రాజు దిష్టి బొమ్మను దళితసంఘం నాయకులు తగలబెట్టారు. డౌన్ డౌన్ రాఘు రామకృష్ణం రాజు అంటూ నినాదాలు చేశారు. రఘు రామకృష్ణం రాజును టిడిపి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# హలో మాల... ఛలో ఒంగోలు




చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం నుండి హలో మాల ఛలో ఒంగోలు కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి మాలలు అత్యధిక సంఖ్యలో చీమకుర్తి నుండి బయలుదేరారు. ప్రకాశం జిల్లా మాలల ఐక్య సంఘాల పిలుపుమేరకు ఛలో ఒంగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయుట కొరకు ప్రతి గ్రామము నుండి మాలలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి బయలుదేరి చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలతో ర్యాలీగా ఒంగోలుకి బయలుదేరారు. ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు తీర్పులో ఎస్సీ, ఎస్టీలను ఆయా రాష్ట్రాలు వర్గీకరించుకోవచ్చు, క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయవచ్చు అన్న తీర్పుపై మాలలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా దేశవ్యాప్తంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళిత మహాసభ, మాల మహానాడు వివిధ మాల సంఘాల, ఉద్యోగ సంఘాల ఐక్యవేదికగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాయి. కార్యక్రమంలో దాసరి హనుమంతరావు, పిల్లి కోటేశ్వరరావు, మట్టికుంట రామానుజులు, గొల్ల ప్రతాప్, భత్తుల అర్జున్ రావు, దాసరి అంజయ్య, వేమా బాల కోటేశ్వరరావు, వేమ అర్జున్, వేమ ఎలమందయ్య, తొట్టెంపూడి సంపత్ రావు, కందుల రామాంజనేయులు పారాబత్తిని పేరయ్య, పైనం గాంధీ, వేమా వెంకట్రావు, వేమా మాల్యాద్రి, వేల్పుల నాగేశ్వరరావు, తదితరుల తోపా టు మండలంలో అత్యధిక మంది మాలలు, మాల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిని అభినందించిన ఎంఈఓ రమేష్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతానాగులవరం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను జిల్లా ఎఎంఓ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచిచూశారు. మంచి రుచిగా భోజనం అందించిన వంట మనుషులను అభినందించారు. అంతే కాకుండా పాఠశాలను ఉద్యానవనంల చెట్లతో, వంట కోసం ఏర్పాటు చేసిన ఆకుకూర చెట్లు, కూరగాయల చెట్లను చూసి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ని అభినందించారు. చుట్టూ ప్రహరీ గోడ లేకపోయిన ప్రధానోపాధ్యాయులు స్వతహాగ ముళ్ల కంచెను ఏర్పాటు చేసి మొక్కలను పెంచటం, విద్యార్థులకు నవోదయ ప్రత్యేక క్లాస్‌లు తీసుకొని మరీ చెప్పటాన్ని ఎఎంఓ అభినందించారు. రికార్డులను స్కూల్ ఆవరణను పరిశీలించి చక్కటి వాతావరణం నడుమ పాఠశాలను ఉండేలా కష్టపడుతున్నా ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శ్రీనివాస్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి పాల్గొన్నారు.

## దోసకాయలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం'



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేదలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని మండల జనసేన యువ నాయకులు కూటాల పవన్ పేర్కొన్నారు. మండలంలోని దోసకాయలపాడు పంచాయతీ పరిధిలోని తోటవెంగన్న పాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఇంటింటికి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు గత వైసీపీ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచి అత్యంత సాహెూపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ అన్నారు. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రి లా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎలమంద, మాజీ ఎంపీటీసీ నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు హరిబాబు, రవి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## భైరవకోనలో జనసేన నేత వరికూటి పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం పలువురు ప్రముఖులు భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా జనసేన కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు, పలువురు భక్తులు పాల్గొని ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీకాలభైరవేశ్వరస్వామి శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు శ్రీ నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నర్రా నారాయణరెడ్డి సూచనలతో దేవస్థానం అర్చకులు వరికూటి నాగరాజును దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఆదివారం సెలవుదినం కావడం కొంతమేర జలపాతం వద్ద నీరు వస్తుండటంతో భారీసంఖ్యలో భక్తులు పర్యాటకులు భైరవకోన సందర్శించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు భక్తులు, పర్యాటకులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## సుందర్ రామిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి



చీరాల, మేజర్‌న్యూస్: హాకీ క్రీడకు వ్యాయామ ఉపాధ్యాయులు సుందరరామిరెడ్డి చేసిన సేవలు ఎనలేనివి అని ఆంధ్రప్రదేశ్ హాకీ ఫెడరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం గోలి సదాశివరావు కళ్యాణ మండపంలో ఇటీవల పదవీ విరమణ చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ఆళ్ల సుందర రామిరెడ్డి సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పూర్వపు ప్రకాశం జిల్లాలో హాకీ క్రీడలో జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసిన ఘనత సుందరరామిరెడ్డికి ఉందన్నారు. సుంద రరామిరెడ్డి, పద్మావతి దంపతులని వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుందర రామిరెడ్డి శిష్యులు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, వెంకటేశ్వ రరావు, కృష్ణమోహన్, కుర్రా రామారావు, వెలుగొండ రెడ్డి, వీరాంజనేయులు, ఏడుకొండలు, పవని భాను చంద్ర మూర్తి, ప్రకాష్, ధన, గోల్డి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రతతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ అన్నారు. కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో స్వచ్ఛ హి సేవ కార్యక్ర మంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల మహిళా అధ్యక్షురాలు ఇనుగంటి సునీత, గణపవరం గ్రామ జన సేన పార్టీ అధ్యక్షులు ఇమడ బత్తిన వెంకయ్య నాయుడు, పంచాయతీ ప్రెసిడెంట్ దేవరకొండ అంకమ్మ, గ్రామ ఉపసర్పంచ్ అంకిరెడ్డి శ్రీవిద్య రవికుమార్ , తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, కర్లపాలెం మండల ఈసీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌కు రూ.50,075లు విరాళం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు రిటైర్డ్ హెడ్మాస్టర్ గాయం రామి రెడ్డి కుమార్తెలు తర్లుపాడు ప్రస్తుత జడ్పిటిసి మెంబర్ వెన్నా ఇందిరా హనుమారెడ్డి, వారి మిగతా ముగ్గురు సిస్టర్స్ కలసి మేము సైతం అంటూ తాము చదువుకున్న స్కూల్‌కి అభివృద్ధి కొరకు రూ.50,075 లు విరాళం ప్రకటించారన్నారు.

## ఘనంగా ఆడపిల్లల దినోత్సవం




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అంతర్జాతీయ ఆడపిల్లల దినోత్సవాన్ని పురస్కరించుకుని బూతుమల్లి గ్రామం లోని మోడ్రన్ రిచ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహిం చారు. వేమూరు గ్రామంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ఆడపిల్లల ప్రాముఖ్యత గురి ంచి ప్లే కార్డులు చేత బూని ప్రచారం చేశారు. మోడ్రన్ రిచ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉత్తమ విద్య బోధన అంది స్తూ సామాజిక అంశాలపై కూడా అవగా హన కలిగించడం జరుగుతుందని పాఠ శాల ప్రిన్సిపల్ జయకుమార్ తెలియ జేశారు. ఆడపిల్లల విశిష్టత గూర్చినటువంటి విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఇంగ్లీష్ మీడియం స్కూల్లో తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు, ఆయనతోపాటు వైస్ ప్రిన్సిపాల్ రాజేష్, మోషే పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులున్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే "పొలం పిలుస్తుంది" లక్ష్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: రైతులకు క్షేత్ర సమస్యలను తక్షణమే పరిష్కరించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేకూర్చడమే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజక వర్గ వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరింపజేసారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి మంగళ మరియు బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తారని, ముందుగా వ్యవసాయ మరియు అనుబంధశాఖలైన పశుసంవర్ధకశాఖ, ఉద్యానశాఖ, మార్కెటింగ్ శాఖ, శాస్త్రవేత్తలు కలిసి పంట పొలాలను పరిశీలించి తదుపరి గ్రామ సభ నిర్వహించి వారి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఒక గ్రామం, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రెండో గ్రామం లో కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమం లో అద్దంకి, మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్, శ్రీనివాసరావు, వ్యవసాయాధికారులు కొర్రపాటి వెంకటకృష్ణ, సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, ఎస్.వి. పి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



వేటపాలెం, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్, బిబి హెచ్ జూనియర్ కాలేజీ 92 బ్యాచ్, పెదకాకాని శంకర్ నేత్రాలయం వేటపాలెం బీబీ హెచ్ జూనియర్ కాలేజీలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని వేటపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, వారు చేస్తున్న కార్యక్రమాలకు మా సహకారం కూడా అందిస్తామని అన్నారు. మానవ అవయవాల్లో కన్ను ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అలాంటి కంటి వైద్యం ఉచితంగా అందించడం వల్ల రోటరీ క్లబ్ వారు చేస్తున్న సేవలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుందని, కంటి వైద్యం చేయించుకోలేని పేదలకు మరింత ఉపకరిస్తుందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు అగోరి, యోగిత శ్రీ 121 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 27 మందికి కంటి ఆపరేషన్లు, 10 మందికి కళ్లద్దాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు ఏవి సురేష్ బాబు, కార్యదర్శి వి.లక్ష్మణస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, మాజీ అధ్యక్షులు బట్ట మోహన్‌రావు, కొత్త వాసు, నున్న నాగేంద్రరావు, పాగడదండ రవికుమార్, కారంచేడు శివరామకృష్ణ, ప్రతి వెంకట సుబ్బారావు, పద్మనాభ శ్రీనివాసరావు, కళాశాల కరస్పాండెంట్ చల్ల వాసుదేవరావు, ఆర్గనైజర్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం గ్రామదేవతలకు పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న రైతులు గ్రామ దేవతలకు పొంగళ్ళు పెట్టుకుని గ్రామదేవతలకు పూజలు చేశారు. ఆదివారం మండలంలోని వి.బైలు గ్రామంలో వర్షంకోసం గ్రామానికి చెందిన రైతులు ప్రజలు గ్రామ దేవతలను ఊరేగించారు. గ్రామానికి వెలుపల ఉన్న అల్లూరి పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలుచేశారు. ఉదయం నుంచి గ్రామప్రజలు ప్రత్యేక పొంగళ్ళు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పోలేరమ్మ తల్లిని గ్రామంలోని ప్రధానవీధుల వెంట ఊరేగింపు చేశారు. వర్షం కురిపించాలని రైతుల గ్రామస్థుల సమస్యలు తీర్చాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంజీవని అనాథాశ్రమానికి 25 కేజీల బియ్యం వితరణ



గిద్దలూరు, మేజర్ న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని సంజీవని అనాధ వృద్ధాశ్రమానికి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో 25 కేజీల రైస్ బ్యాగ్ వితరణ చేయటం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ ఆపదలో కష్టాల్లో బాధల్లో ఎవరు లేరుఅని మదన పడుతున్న వారికి తోచిన రీతిలో చేయూత నివ్వడం మానవుడి కనీస కర్తవ్యం అని ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు సభ్యుల సొంత నిధులతో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవని అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకులు రాజశేఖర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు రత్నం, కాశయ్య, భార్గవ్, శ్రీను, సిద్ధయ్య, నాయబ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఉగ్రకు సర్పంచ్ బత్తుల వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక పంచాయతీ అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని పంచాయతీలో కాలువలు అంతర్గత సిమెంట్ రహదారుల నిర్మాణం స్థానిక యస్సి ఎస్టీ బీసీ కాలనీల్లో విద్యుత్తులైన్లు మార్పు, గణేశునిపల్లెలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం రేగులచెలక నుండి గుంతచెన్నంపల్లె వరకు తారురోడ్డు నిర్మాణం పంచాయతీ పరిధిలో చెరువుల అభివృద్ధి గణేశునిపల్లె రేగులచెలక గ్రామాలలో శుద్దజల కేంద్రాలు ఏర్పాటు, గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నుండి గ్రావెల్ రోడ్డు నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి, రమణయ్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అవసరమైన నిధులు మంజూరుకు కృషిచేస్తానని తెలిపారు.

## పేద విద్యార్థినికి 'డా.మద్దాళి' ఆర్థిక సహాయం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: తన పుట్టిన రోజున పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేయటం అదృష్టంగా భావిస్తున్నానని డా.మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు 62వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడవ సంవత్సరం డిగ్రీ చదువుతున్న పేద విద్యార్థిని రమ్యకి డా.మద్దాల మాధవరావు తన పుట్టిన రోజును పురస్కరించుకొని ఆర్థిక సహాయంతో పాటుగా నోటు పుస్తకాలను జగ్జీవన్‌రామ్ యూత్ ఫోర్స్ సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. తన పుట్టిన రోజు విద్యాభివృద్ధికి పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా మద్దాళి మాధవరావు కేక్‌ను కట్ చేశారు. అనంతరం డా.మద్దాళిమాధవరావును జగ్జీవన్‌రామ్ యూత్, ఫోర్స్ సంస్థ ఘనంగా సన్మానించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. జగ్జీవన్‌రామ్ యూత్ ఫోర్స్ ప్రతినిధి ఆలూరి చిరంజీవి మాట్లాడుతూ శ్రీ అభయ సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ సంస్థ ద్వారా జగ్జీవన్‌రామ్ యూత్ ఫోర్స్కు క్రీడా సామాగ్రి, నోటు పుస్తకాలు, తదితర సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ యూత్ ఫోర్స్ ప్రతినిధులు ఆలూరి చిరంజీవి, చంద్రశేఖర్, డేవిడ్, ప్రభాకర్, ఆలూరి వెంకట్రావు, చిన్న, కిషోర్, సోని తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ మాధవరావును కలిసిన టిడిపి నాయకులు




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.మాధవరావును ఆదివారం సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో హనుమంతునిపాడు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి టిడిపి నాయకులు కుందురు నారాయణ రెడ్డి, కోటపాటి శేషయ్య గంగిరెడ్డి రమేష్ రెడ్డి, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, బెంజిమెన్, ఎర్రయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రమైన సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులతో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## 100 రోజుల కూటమి పారిపాలన అద్భుతం:పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ

### 29వ డివిజన్‌లో ఇంటింటికి 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 100 రోజుల కూటమి ప్రభుత్వం పరిపాలన అద్భుతంగా ఉందని, అన్నీ వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, తెలుగునాడు అంగన్వాడి-డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి అన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఆదేశాలతో డివిజన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలను సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కలిసి ఇంటింటికి అందజేశారు. ప్రజలకు కరపత్రాలు, స్టిక్కర్లు అందించి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై రేపు లోక్ అదాలత్ కార్యక్రమం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీన విద్యుత్ సమస్యలపై వినియోగదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు సంతమాగులూరు మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అద్దంకి ఎలక్ట్రికల్ డి ఈ మస్తాన్‌రావు తెలిపారు ఈ కార్యక్రమం 24వ తేదీన సంతమాగులూరు విద్యుత్ శాఖ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు

## ముప్పాళ్ళపాడులో 'ఇది మంచి ప్రభుత్వం'



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఘనంగా పాల్గొనడం జరిగింది. 100 రోజుల పరిపాలనలో పెన్షన్లు పెంచడం పేద వాళ్ళకి 3 పూట్ల 5 రూపాయలకే అన్నా క్యాంటీన్లు ద్వారా భోజనం అందించడం, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం ద్వారా ప్రజలు 100 రోజుల కూటమి ప్రభుత్వం అమలు చేయడం ద్వారా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్వారీలలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

### వేతనాలు పెంచి అగ్రిమెంట్లు అమలు చేయాలి: సీపీఎం డిమాండ్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సీపీఎం చీమకుర్తి గ్రానైట్ కార్మికుల శాఖ మహాసభ, రాంనగర్ శాఖా మహాసభలు చీమకుర్తిలో జరిగాయి. పులి ఓబులరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, సీపీఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు, మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, క్రిస్టిపాటి చిన్నపరెడ్డి, బొజ్జా వీరాంజనేయులు పాల్గొని మాట్లాడారు. రాంనగర్ శాఖా కార్యదర్శిగా సిహెచ్ కొండయ్య, గ్రానైట్ వర్కర్స్ శాఖా కార్యదర్శిగా బి.ఓబులేసు ఎన్నికయ్యారు. శాఖా మహాసభలు ముందుగా సీపీఎం జెండావిష్కరణ చేసి సీతారాం ఏచూరి తదితర విప్లవమృత వీరులకు నివాళులు అర్పించారు. ఈ మహాసభలలో శాఖ సభ్యులు ఎం.లక్ష్మినారాయణ, టి.శ్రీను, శంకర్, కనకరాజు, ఎం.పాండు, డి.వాలేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, బి.ఆంజనేయులు, సాయి, దేవరాజు,ఇ.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సంస్థ పొదిలి శాఖలో శ్యామల మల్లికార్జున్ ఆధ్వర్యంలో 10 మంది సభ్యత్వాలు నమోదు

పొదిలి, మేజర్‌న్యూస్: మానవతా స్వచ్ఛంద సంస్థ పొదిలి శాఖ వినుకొండ శ్యామల మల్లికార్జున్ ఆధ్వర్యంలో 10 మందికి సభ్యత్వాలు నమోదు చేశారు. సభ్యత్వ పుస్తకాలను మానవత అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వర రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ ముప్పవ్వ పార్థసారధి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, డైరెక్టర్ యర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంకమ్మరావుకు 'పడవల లక్ష్మణస్వామి స్ఫూర్తి పురస్కారం' ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'సహజ సాహితి'' సాహిత్య, సాంస్కృతిక సేవాసంస్థ అధ్యక్షులు వడలి రాధాకృష్ణ ఆధ్వర్యంలో లయన్ కాకరపర్తి వెంకటేశ్వర్లు సభా ప్రాంగణంలో ఆదివారం ఉదయం రోటరీక్లబ్ ( మునిసిపల్ ఆఫీసు దగ్గర) సమావేశ మందిరం చీరాల నందు వివిధ సాహితీ,సాంస్కృతిక రంగాలలో విశిష్టసేవలందిస్తున్న ప్రతిభా మూర్తుల పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. ఈసందర్భంగా ఒంగోలుకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, కవి, ఆంధ్రోపన్యాసకులు, కళామిత్రమండలి ( తెలుగు లోగిలి) జాతీయసంస్థ, ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్యల అధ్యక్షులయిన డాక్టర్ నూనె అంకమ్మరావుకు 'శ్రీ పడవల లక్ష్మణస్వామి స్మారకస్ఫూర్తి పురస్కారం -2024'ను ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. అనంతరం అంకమ్మరావు చేస్తున్న సాహిత్య కృషిని కొనియాడారు. కోడూరి ఏకాంబరేశ్వర బాబు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా బండారుపల్లి హేమంత్ కుమార్,పోలుదాసు రామకృష్ణ, అంగలకుదిటి నాగవీరభద్రాచారి, చందలూరి బాల వెంకటేశ్వరరావు, గౌరవ అతిథులుగా డా అందెమురళి వరప్రసాదరావు, ప్రసాద్ వెన్నెలగంటి సీతారామాంజనేయ శర్మ, ఆవుల దయాకర రెడ్డి, జూటూరి సీతారామ శాస్త్రి, వేములపాటి దాశరథి తదితరులు పాల్గొన్నారు. సభా నిర్వాహకులుగా మంత్రి కృష్ణ మోహన్, పవని భానుచంద్ర మూర్తులు వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో మాగిశెట్టి సురేష్‌బాబు, పాలెం శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర దత్తు, బత్తుల బ్రహ్మారెడ్డి, మిడసల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.





## తాత ఆశయాలను కొనసాగిస్తా : ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలులో ఘనంగా స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి**

**నివాళులర్పించిన ఎంపి మాగుంట, కూటమి నేతలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: తాత ఆశయాలను కొనసాగిస్తానని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఒంగోలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆంజనేయులు విగ్రహానికి ఎమ్మెల్యే దామచర్లతో పాటు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు. దామచర్ల ఆంజనేయులు రాజకీయ జీవితం ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, పార్టీ పరిశీలకులు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.





## చంద్రన్న స్ఫూర్తితో దర్శి అభివృద్ధి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఇది మంచి ప్రభుత్వం 3వ రోజు ముండ్లమూరు మండలం కెల్లంపల్లిలో ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ దర్శి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పట్ల మీరు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా అని ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యువత కు స్ఫూర్తి ప్రదాత విద్యాశాఖ లోకేష్ బాబు, జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయులు స్వామి విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న విషయం మీరు చూస్తున్నారు. వరద వంటి విపత్తులను ఎదుర్కొని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాజధాని అమరావతి పునర్నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు జీవ కళ పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు పవన్‌కళ్యాణ్ ఆలోచనలో నుండి గ్రామసభల ఏర్పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, చెత్త పన్ను ఎత్తివేత ఇలా వంద రోజుల్లో 100 రకాల ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చంద్రబాబు స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంను అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. దర్శిలో మౌలిక సదుపాయాల కల్పన, తాగు సాగునీటి కోసం తీసుకోవాల్సిన కార్యక్రమాలపై, లింక్ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు నేను నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కోసం పనిచేస్తానని అందరికీ హామీ ఇస్తున్నాను అని తెలిపారు. ప్రకాశం జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి దర్శి ప్రాంతా అభివృద్ధిపై దర్శిలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని గ్రామీణ రోడ్లు నిర్మాణం ఇతర సమస్యల పై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం ఆయన సానుకూలంగా స్పందించి దర్శి అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, కెల్లంపల్లి గ్రామ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంతో పారదర్శకపాలన

**- 'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి -**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో పారదర్శక పాలన అందిస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమం మండలంలోని రేగులచెలక పంచాయతీలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య అధ్వర్యంలో నాయకులు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు అనంతరం గ్రామంలో ప్రభుత్వం వందరోజుల పాలన కరపత్రాలు ప్రజలకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేసినట్లు అందుకు పవన్ కళ్యాణ్ కు రేగులచెలక సర్పంచుగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వందరోజుల పాలనలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కొన్నింటిని అమలుచేసి ఇది మంచిప్రభుత్వం ప్రజాప్రభుత్వంగా పేరుగాంచినట్లు అన్నారు. ఈ సందర్భంగా రేగులచెలక గ్రామ పంచాయతీకి సంభందించి రైతులకు ఇబ్బందులు లేకుండా వెబ్ ల్యాండ్ పునరుద్ధరణ 15రోజుల్లో పరిష్కరిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారని అదేవిధంగా పంచాయతీలో సైడు కాలువలు అంతర్గత సిమెంట్ రహదారులు ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవననిర్మాణంనకు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, జనసేన సమన్వయకర్త వరికూటి నాగరాజు, ఎంపిడిఒ రామచంద్రరావు, తహశీల్దార్ మంజునాథరెడ్డి, ఇఒపీఆర్డీ సుందర రామయ్య, ఆర్ డబ్ల్యుయస్ ఎఇ రమేష్, విద్యుత్ ఎఇ కె.మొహనరెడ్డి,ఎపియం విద్యాసాగర్, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, జిల్లా గొర్రెలసొసైటీ అధ్యక్షుడు తోడేటిగోపి, తెలుగు రైతు అధ్యక్షుడు టి.చినగురవయ్య, సర్పంచులు కామనబోయిన వెంకటస్వామి(రమణమ్మ), మద్దిశెట్టి శైలజనరసింహ, ముప్పాళ్ల శ్యామల, శ్రీరాం పద్మావతి, మాజీ ఎంపిపి టిపి అల్లూరయ్య, యన్.సి. మాలకొండయ్య, షేక్ అబ్దుల్లా, జి.జయరాములు, బొబ్బూరి రమేష్, తిరపతయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, దాసరి మల్లికార్జున, వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, వెంకటరెడ్డి, రాజు, జి.రామచంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పామూరు రాక

**ఐదు కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేడు పామూరు పట్టణానికి విచ్చేయుచున్నారని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

పట్టణంలో ఐదు కోట్లతో జరగబోయే సిమెంట్ రోడ్ల పనులకు నేడు ఉదయం 11 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ప్రారంభోత్సవ



శిలాఫలకం శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టిడిపి కూటమి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరవుతున్నా రన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

## మీడియాతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శిగా అవకాశం కల్పించినటువంటి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసిసి ఆర్గనైజేషన్ జన సెక్రటరీ పార్లమెంట్ సభ్యులు కేసి వేణుగోపాల్ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ పార్టీ వ్యవహారాల బాధ్యులు మాణిక్యం ఠాగూర్‌కి, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డికి సిడబ్ల్యుసి సభ్యులు ఎన్. రఘువీరా రెడ్డికి గిడుగు రుద్రరాజుకి మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావుకి ఏఐసిసి కార్యదర్శి ఝార్ఖండ్ వ్యవహారాల ఇన్చార్జి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గడచిన పది సంవత్సరాలు నాకు సహకరించినటువంటి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకి కార్యకర్తకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమింపబడినటువంటి షేక్ సైదాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, జిల్లా ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ దేవి రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, పీసీసీ సభ్యులు ఎస్కే రసూల్, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జిల్లా ఐఎన్టీయూసీ చైర్మన్ ఉంగరాల శ్రీనివాసరావు, జిల్లా లీగల్ సెల్లు చైర్మన్ సుదర్శన రవి, రాష్ట్ర నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా నాయకులు జాకాబ్, ఒంగోలు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గిద్యోను, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వరరెడ్డికి సన్మానం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పత్రికా రంగంలో సుదీర్ కాలంగా జర్నలిస్టుగా పనిచేసిన కొత్తపట్నం గ్రామానికి చెందిన కోడూరు వెంకటేశ్వర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆదివారం జిల్లా కేంద్రమైన ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో ఆప్సా డెమొక్రటిక్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయనను సత్కరించడం జరిగింది. పత్రిక రంగంతో పాటు ఉపాధ్యాయ వృత్తిలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా ప్రైవేట్ పాఠశాలలో సుదీర్ఘ అనుభవం ప్రదర్శించి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను ఉన్నత శిఖరాలలో ఉండే విధంగా తీర్చిదిద్ది నందుకు ఆయనను సన్మానించడం జరిగిందని ఆప్సా డెమోక్రటిక్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కే. హరిబాబు తెలిపారు. కోడూరి వెంకటేశ్వర్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులను కూడా సన్మానించి సత్కరించారు.

# మల్లవరం వెంకన్న సన్నిధిలో గోశాల ప్రారంభం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లవరం శ్రీవేంకటేశ్వర ఆలయం అభివృద్ధి శరవేగంగా జరుగుచున్నది. గత 5 సంవత్సరాలనుండి మల్లవరం శ్రీవారి వనం పేరుతో కమిటీగా ఏర్పాటు చేసి ఆలయ పరిసరాలు మొత్తం పచ్చదనం పరుచుకొనే విధంగా వేలాదిగా పలు రకాలైన మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నారు. భక్తులకు తలనీలాల సమర్పణ, వసతి గృహాల సముదాయం కొరకు కోటి రూపాయల ఖర్చుతో భవనాల నిర్మాణం చేపట్టారు. 5వ వార్షికోత్సవము సందర్భంగా ఆదివారం నూతనంగా గోశాల ప్రారంభం చేసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండవ జయంత్ బాబు దంపతులు, మండవ గోపి దంపతులు, పాల్గొన్నారు. చలువాది బదరీ నారాయణ గోమాతకు పూజలు నిర్వహించారు. శ్రీవారి వనం కమిటీ చేపట్టిన కార్యక్రమాలు ఆలయానికి భక్తుల సందర్శన పెరిగే విధంగా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి వనం కమిటీ గౌరవ అధ్యక్షులు కావూరి వాసు, అధ్యక్షులు మార్నేని కృష్ణా రావు, ట్రెజరర్ మన్నం శ్రీనివాస్, కమిటీ సభ్యులు ముప్పవరపు ధనలక్ష్మి, కారుమూడి చిన్న వెంకటేశ్వర్లు, చుండూరి చలపతి రావు, రావూరి నరసింహారావు, తేళ్ళ సుబ్బారావు, పల్లకి రామ సుబ్బారెడ్డి, గంటా శ్రీనివాసరావు, చందోలు సుబ్బారావు, ఆలయ ఈఓ నాగేశ్వర రావు, ఆలయ ప్రధానఅర్చకులు నారాయణం వెంకటాచార్యులు శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చక స్వాములు కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు, భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.


## ఊర చెరువును మంచినీటి చెరువుగా అభివృద్ధి చేయాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో ఊర చెరువును సిపిఎం బండ్ల మిట్ట శాఖ ఆధ్వర్యంలో సిపిఎం నగర కార్యదర్శి జీ. రమేష్ శాఖ కార్యదర్శి పి. నరసింహారావు సిపిఎం నాయకులు మారెళ్ళ సుబ్బారావు సిపిఎం నాయకులు మాజీ కౌన్సిలర్ కే విశ్వ సేన్ సిపిఎం నాయకులు టీ భక్తసింగ్ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ అశుభ్రంగా ఉండటాన్ని మురికి చెత్త డంపు చేయడాన్ని వారు నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఒంగోలు ఊర చెరువులో చెత్త మురికినే డంపు చేస్తున్నారు దీనివలన చుట్టుపక్కల ప్రజలకు దుర్గందం వస్తుంది మార్కెట్ కు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీని నివారణ కోసం ఊర చెరువును అభివృద్ధి చేయాలని, మంచినీటి చెరువు గా మార్చాలని కోరారు చెరువు చుట్టూ 7 ఎకరాల్లో వాకింగ్ ట్రాక్ పిల్లల పార్కు ఏర్పాటు చేయాలని కోరారు దీని వలన చుట్టుపక్కల ప్రాంతాలలో భూగర్భ జలాలు పెరుగుతాయి అన్నారు. కావున ఊర చెరువు అభివృద్ధికి ప్రభుత్వం ఒంగోలు నగరపాలక సంస్థ పాలకవర్గం కలిసి కృషి చేయాలి అన్నారు చెరువు ఆక్రమణ గురికాకుండా కాపాడాలని ప్రవేటి వ్యక్తులు కుకట్టబెట్టకుండా చూడాలని కోరారు హైదరాబాదులోని హైడ్రా తరహాలో వ్యవస్థను ఏర్పాటు చేసి భూములను కాపాడాలని కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించాలని కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## వరద బాధితులకోసం పంగులూరు గ్రామస్తుల ఆర్థిక సహాయం

పంగులూరు, మేజర్ న్యూస్: భారీ వర్షాలకు అతలాకుతలమై తీవ్ర ఇబ్బందులు గురైన వరద బాధితుల కోసం అండగా మేమున్నామంటూ ఆపన్న హస్తం అందిస్తూ ఎందరికో మార్గదర్శకంగా నిలిచారు పంగులూరు గ్రామానికి చెందిన తాళ్లూరి రామాంజనేయులు వారి మిత్రబృందం. వివరాల్లోకి వెళితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడ తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలు వాన నీటితో భారీగా నీటి ముంపునకు గురియ్యి అక్కడున్న ప్రజలు తీవ్ర కష్టాలు పాలయినారు. దీంతో పంగులూరు గ్రామానికి చెందిన తాళ్ళూరి రామాంజనేయులు తమ మిత్రులతో కలసి నాలుగు రోజులు పాటు పంగులూరు గ్రామములో పర్యటించి గ్రామ ప్రజల నుండి ఒక లక్షా పదివేలు రూపాయలు నగదు రూపంలో సేకరించి ఆ వచ్చిన మొత్తాన్ని ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కి డీడీ రూపంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారికి అందజేసినారు. సామాజిక బాధ్యతతో వరద బాధితులకు అండగా నిలిచిన రామాంజనేయులు వారి మిత్ర బృందంను పంగులూరు గ్రామస్తులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించారు.ఈ కార్యక్రమములో బాచిన శ్రీనివాసరావు (దేవుడు శ్రీను), వడ్డెంపూడి హనుమంతరావు, పఠాన్ అబ్దుల్ రఫి, సర్ధన సుబ్బారావు, చిలుకూరి మాధవి తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు దుస్తులు అందించిన మండల ఆర్యవైశ్యులు



పంగులూరు, మేజర్ న్యూస్: విజయవాడ వరదలకు నిరాశ్ర్యులైన బాదితులకు సహాయం అందించి అండగా నిలిచారు. జే.పంగు లూరు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు. ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్ శివ శేషరావు సెక్రటరీ సోము నాగేశ్వరరావు మాజీ ప్రెసిడెంట్ మద్ది సుబ్రహ్మణ్యం కోశాధికారి సాము సురేష్‌బాబు సేకరించిన 85వేల రూపాయల ఆర్థిక సాయంతో విజయవాడ ఎస్‌బి కాలని సత్యనారాయణ పురంలో వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం కమిటీ వారి ఆధ్వర్యంలో 250 మంది వరద బాధితులకు దుప్పట్లు చీరలు లుంగీలను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య కమిటీ సంఘ సభ్యులకు మండలంలోని ఆర్యవైశ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా వైఎస్‌ఆర్ దివ్యాంగుల విభాగ రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



పొదిలి మేజర్‌న్యూస్: వైఎస్ ఆర్సిపి ప్రకాశం జిల్లా దివ్యాంగుల విభాగం కొండరాజు రమణయ్య ఆధ్వర్యంలో శనివారం జిల్లా పొదిలి దివ్యాంగుల విభాగం మండల అధ్యక్షుడు ఆంజనేయులు సారథ్యంలో వైఎస్‌ఆర్సి దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బందెల కిరణ్ రాజ్ జన్మదిన సందర్భంగా పొదిలిలో వైఎస్‌ఆర్సిపి దివ్యాంగుల విభాగం పొదిలి కార్యాలయంలో జన్మదిన వేడుకలు చేయడం జరిగింది.


## ఘనంగా ఎన్ఎస్ ఈశ్వర ప్రసాద్ వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శర్మ కళాశాల మాజి అధ్యాపకులు కీర్తి శేషులు ఎన్ఎస్ ఈశ్వరప్రసాద్ 13వ వర్ధంతిని పురస్కరించుకుని పూర్వ విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం స్థానిక సీతారామపురంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. విగ్రహం పరిసరాలను అభివృద్ధి పరచాలని నిర్ణయించారు. విగ్రహ కమిటీ కోశాధి కారిగా వి. దిలీప్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెల్లి ప్రసాద్, చక్రపాణి, ఆయన తనయుడు శ్రీనివాస ప్రసాద్ పూర్వ విద్యార్థులు వి.దిలీప్‌కుమార్, కళ్యాణ్, భక్తవత్సలం, ఎం. పిచ్చయ్య, పోలయ్య, శేషగిరి పాల్గొన్నారు.



# ప్రజల మధ్య ఉద్రికతలు సృష్టించడం మానుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: నియోజక వర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, వైసిపి పార్టీలు పోటీపడి ప్రజల మధ్య ఉద్రికతలు సృష్టించడం మానుకోవాలని, నిధులు తెచ్చి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి దరిశి అభివృద్ధికి కృషి చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు కోరారు. సుందరయ్య భవనంలో ఆదివారం జరిగిన చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన నియోజక వర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటివల దర్శి ఉద్రికతంగా మారిపోయిందని, ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం పెరిగిపోవడం ఆందోళన




కలిగిస్తుందని అవేధన వ్యక్తం చేశారు. దరిశి ప్రాంతం లో 35 వేల ఎకరాలలో వరిపంట సాగు జరుగుతుం దని, సాగర్ పూర్తిగా నిండిపోయి సముద్రం పాలౌతున్నా ప్రభుత్వం ఇప్పటికి కూడా అధికారికంగా ప్రకాశం జిల్లాకి వరిపంటకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇస్తామని ప్రకటించక పోవడం అన్యాయం అని అవేధన చెందారు. నిత్యావసర సరుకులు, కూరగా యలు, ఉల్లిపాయలు, వంటనూనె తదితర ధరలు ఇటివల బాగా పెరిగిపోయాయని అన్నారు. దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు, దొనకొండ, కురిచేడు , దరిశి, ముండ్లమూరు నాయకులు ఉప్పు నారాయణ, కె.వి.పిచ్చయ్య, కుందుర్తి అనిల్, ఆంజనేయులు, ఈమని నాగేశ్వరరావు, కర్నా హనుమయ్య, కాలే బాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరే కొనసాగించాలి



చీరాల, మేజర్‌న్యూస్: తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బాపట్ల జిల్లా చీరాలలో ఆర్యవైశ్య సంఘాలు, కూటమి నేతలు నిరసన చేపట్టారు. ముక్కోణపు పార్క్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నినాదాలు చేశారు. తెలుగువారి ఉనికిని దేశానికి చాటిచెప్పి ప్రత్యేక రాష్టం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరు మార్చడం మంచి విధానం కాదన్నారు. పొట్టి శ్రీరాములు అనే వ్యక్తి ఒక ప్రాంతానికో, రాష్టానికో సంబందించిన వ్యక్తి కాదని ప్రపంచ దేశాలలో చరగని చిరునామా అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం తెలుగు వారి మనోభావాలను దెబ్బతీయకుండా పేరు మార్పుపై పునరాలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో గజవెల్లి శ్రీనివాసరావు, అరవపల్లి కుమార్, చంద్ర, రత్నబాబు, శ్రీనివాసరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ మాధవరావుని కలిసిన టీడీపీ నాయకులు




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.మాధవ రావును ఆదివారం సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో హనుమంతునిపాడు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, టిడిపి నాయకులు కుందురు నారాయణరెడ్డి, కోటపాటి శేషయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మ రెడ్డి, వెంకటరెడ్డి, బెంజిమెన్, ఎర్రయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## రాజ్యం మాదే అంటున్న గ్రామ సింహాలు






కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి గ్రామంలో రాజ్యమేలుతున్న గ్రామ సింహాలు. ఎక్కడ చూసినా విచ్చలవిడిగా రెచ్చిపోతున్న గ్రామ సింహాలు బాటసారులను, అలాగే వాహనదా రులపై విర్రవీగుతున్న కుక్కలపై చర్యలు తీసుకో వడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు వబోతు న్నారు. చిన్నపిల్లలు పెద్దవారు అని తేడా లేకుండా దాడులకు పాల్పడుతున్న గ్రామ సింహాలపై పంచాయతీ అధికారులు ఏమైనా నిద్ర వ్యవస్థలో ఉన్నారా అంటున్న స్థానిక ప్రజలు. చిన్నపిల్లలు స్కూల్‌లోకి వెళ్లడానికి ఏ సమయంలో ఏ ప్రమాదం కుక్కల ద్వారా వస్తుందో తెలియక తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతు న్నారు, ఊర్లకు వెళ్లి తిరిగి రాత్రివేళలో ఇళ్లకు వచ్చే సమయంలో ప్రతి వీధిలో గుంపులు గుంపులుగా ఉన్న గ్రామ సింహాలను దాటుకుంటూ వారి నివాసానికి చేరాల ంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు. అయినా సంబంధిత అధికారులు వీటిపై చర్యలు తీసుకోవడంలో మరిచారా అని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామ సింహాల బెడద నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## తిరుమల లడ్డు కల్తీ చేసిన వారిని ఆ భగవంతుడు క్షమించడు

చీరాల, మేజర్‌న్యూస్: తిరుమలలో జరిగిన అపచారం యావత్ హిందూ ధర్మంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని బాపట్ల జిల్లా అర్చక సంక్షేమ సంఘం కోశాధికారి వేదాంతం కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో మాట్లాడుతూ పరమ పవిత్రమైన తిరుమల క్షేత్రంలో స్వామి వారి ప్రతి రూపంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదంలో కమిషన్లకి కక్కుర్తి పడి కల్తీ నెయ్యిని, అందునా జంతు వ్యర్థాల తోటి తయారు చేసిన నూనె నుండి తీసిన నెయ్యిని వాడటం ఎంతో బాధాకరమని అన్నారు. స్వామి వారికి ప్రపంచ వ్యాప్తంగా ఎందరో కోట్లమంది భక్తుల మనోభావాలను దెబ్బ తీసే ఈ చర్యని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అలాగే స్వామి వారికి జరిగే నిత్య ప్రసాదాల నివేదనలలో జరిగిన అపచా రాన్ని గురించి తెలిసి ఎంతో విచారిస్తున్నా మని,ఇటువంటి సమయాలలో హిందూ సంఘాలు, ధార్మిక పరిషత్తులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ కూడా ఏకతాటి పైకి వచ్చి ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించా ల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు.ఈ కల్తీ వ్యవహారంలో ఏ అధికారి గానీ, ఏ రాజకీయ నాయకుడు గానీ, ఎవరైనా సరే ఆ భగవంతుడు విధించే శిక్షకి సిద్ధంగా ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీలు గాని, రాజ కీయ నాయకులు గానీ, హిందువుల మనోభావాలతోటి ఆడుకోవద్దని తెలిపారు. ఈ సమావేశంల ప్రధాన కార్యదర్శి దిట్టకవి వాసుదేవ సంపత్ కుమార్ ఆచార్యులు, మూలం రాజు రాజ్ కుమార్, నారాయణం శ్రీనివాసా చార్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో బొల్తా - ఆరుగురికి గాయాలు



దర్శి, మేజర్‌న్యూస్: అదుపుతప్పి ఆటో బొల్తా పడి ఆరుగురికి గాయలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. రాజంపల్లి నుంచి శివరాజ్ నగర్‌కు కూలీలును తీసుకొని వెళుతుండగా కురిచేడు రోడ్డు లోని పెద్ద కాలువ కుక్క అడ్డు రావటంతో ఆటో బోల్తా పడి ఆరుగురికి గాయలు అయ్యాయి. వెన్న పూస వెంగమ్మ, వెన్నపూస రజిత, ఆర్.నారాయణమ్మ, ఎం.వెంకయ్య, మరో ఇరువురుకి గాయలు అయ్యాయి క్షతగాత్రులు ను 108సిబ్బంది ఈ. ఎన్. టి ప్రసాద్, ఫైలట్ కె. నరేష్ దర్శి ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు.

## ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

మార్టూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మలన నియంత్రణ సంస్థ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో ఆరు వారాలుగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన మరియు వివిధ అంశాలపై 'మీకు తెలుసా' ఐఇసి అవగాహన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగానే ఏడోవారం అయినా మద్యపానం, మాదక ద్రవ్యాల వినియోగం కలుగు నష్టాలు నిర్మూలనపై మార్టూరు మారుతీ కాటన్ స్పిన్నింగ్ మిల్‌లోని వలస కార్మికులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కంపెనీ జనరల్ మేనేజర్ పి.వెంకటరత్నం, హెల్ప్ టిఐ ప్రాజెక్ట్ డాక్టర్ బి.వి.సాగర్ మాట్లాడుతూ మద్యపానం, మాదకద్రవ్యాల బానిసలై ఆ మత్తులో విచక్షణ కోల్పోయి విచ్చలవిడి శృంగారానికి పాల్పడి హెచ్ఐవి ఎయిడ్స్ బారిన, సుఖ వ్యాధులు బారిన, ప్రాణాంతకమైన వ్యాధులకు గురవుతున్నారని అతి చిన్న వయసులోనే ఈ వ్యాధులు గురై




తమ అమూల్యమైన జీవితాన్ని పిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని ఇది చాలా బాధాకరమని ఇటువంటి సమాజాన్ని పట్టిపీడుస్తున్న రుగ్మతల సమాజంలో నిర్మించాలంటే వీటి వల్ల కలుగు నష్టాలపై క్షేత్రస్థాయిలో అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి టోల్ ఫ్రీ 1097పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాట్ వుడ్ హెల్ప్ టిఐ ఔట్ రిచ్ వర్కర్ కె దుర్గా, పిఈలు రూతు,సల్మా, ప్రమీల పాల్గొన్నారు.

## ఘగరు ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చీరాల, మేజర్‌న్యూస్: శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో వాడరేవు ఆశ్రమం ఆవరణలో షుగరు ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిభిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 1137 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నెలకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిబిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగు నీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం అలవాటు చేసుకోవడం ద్వారా షుగరు నియంత్రణలో ఉంచుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా సిబార్ దంత వైద్య కళాశాల వైద్య బృందం సహకారంతో రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో దంత, నోటికి సంబంధించిన వ్యాధులు, నోటి క్యాన్సర్ నిర్ధారణకు వేలో స్కోప్ అనే ఒక ప్రత్యేకమైన పరికరంతో పరీక్షలు చేశారు. పరీక్షల్లో నోటి క్యాన్సర్ లక్షణాలు కనబడిన వారికి కావలసిన వైద్యం ఉచితంగా చేసేందుకు ఏర్పాటు చేసినిట్లు ట్రస్ట్



మేనేజర్ తెలిపారు. క్యాంపులో డాక్టర్ ఎం.రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఏ.సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేశారు.

## జూదరుల పేకాట పై చందోలు పోలీస్ వేట



పిట్టల వాని పాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఖాజీపాలెం గ్రామం లో పేకాటాడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించినట్టు చందోలు ఎస్సై ఆర్ స్వామి శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలోని ఖాజీపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించగా వారి వద్ద ఉన్న 3650రూ నగదును సీజ్ చేసి నలుగురు జుధారులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఆర్ స్వామి శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు జయప్రదం చేయండి

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్ట రను స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యంలో మండల జెవివి నాయకులు ఆదివారం ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు యం.తి రుపతి రెడ్డి మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో ఈ నెల 25న 8,9,10వ తరగతుల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిం చబడుతోందని తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి అటుకర మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులకు మూఢ నమ్మకాలు, విశ్వాసాలు తొలగించి, శాస్త్రీయ మైన ఆలోచనలు, విజ్ఞానాన్ని పెంపొందించుటకు ఈ చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో ఉపయో గపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు యం.కేశిరెడ్డి, డి.నర్సయ్య, పి.రాజగోపాల్ రెడ్డి, సిహెచ్ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయినులు ఐ.రిబ్కా, జె.మాధవిలు పాల్గొన్నారు.



# వంద రోజుల్లోనే ఎంతో మేలు చేశాం: కోటపాటి జనార్దన్



పామూరు, మేజర్‌న్యూస్: అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ప్రజలకు ఎంతో మేలు చేసి చూపించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం బజారు నుంచి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమా లను వివరించారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. పలు ఇళ్లకు ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికిం చారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపా టి జనార్దన్ రావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందన్నారు. ఇలాంటి కష్ట సమయంలో కూడా కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే అనేక హామీలు అమలు చేసింద న్నారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి శ్రీనివాసులు, పంచా యతీ కార్యదర్శి వి. బ్రహ్మానందరెడ్డి, టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు,పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు,యిర్రి కోటిరెడ్డి, షేక్. ఖాజా రంతుల్లా, కోటపాటి నరసింహారావు, కోట పాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, ఆర్ఆర్ రఫీ, పిడుగు శ్రీను, కావేరి రసూల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై అధికారులు తనిఖీలు



చీరాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనలు మేరకే ఎరువులు విక్రయాలు జరపాలని భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారిణి సుమతి అన్నారు. హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి మరియు జిల్లా వ్యవసాయాధికారి రామకృష్ణ ఆదేశాల మేరకు ఏవో సుమతి దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా రికార్డులు, స్టాక్ పరిశీలించారు. లైసెన్సు తనిఖీ చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వీరభద్రాపురంలో 'ఇది మంచి ప్రభుత్వం'



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజుల్లోనే ఎంతో మేలు చేసిం దని వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరిస్తూ మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి స్టిక్కర్లను అంటించారు. తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం వీరభ ద్రాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్ర మాన్ని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన కార్యక్రమాల వివరాలను వివరిం చారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షు లు పునాటి వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్ఛార్జి గొడుగు లూరి కిరణ్, సచివాలయ సిబ్బంది వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటిన విజయనగర్ కాలనీవాసులు



చీరాల, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు చేయుతగా నిలిచేందేకు చీరాల విజయనగర్ కాలనీ వాసులు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద లు అందరు కలసి సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.1,17, 000 చెక్కును ఎమ్మెల్యే మాలకొండయ్యకు అందజే శారు. వరద బాధితులు చేయూతగా ఉండేందుకు గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయ మన్నారు. కార్యక్రమ ంలో తెళ్ళ లక్ష్మీప్రసాద్, తేళ్ళ దేవదానం, తేళ్ళ ప్రసాద్, తెళ్ళ ఏసుపదం, తేళ్ళ వెంకటస్వామి, తేళ్ళ సుందరరావు, బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, దుడ్డు వందనం, తేళ్ళ లక్ష్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన షేక్ హమీద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కొణిదెన గ్రామానికి చెందిన ఒక మహిళ పట్ల అదే గ్రామానికి చెం దిన హమీద్ మహిళ ఇంటికి వెళ్లి చేయి పట్టుకొని ఇం ట్లోకి లాక్కెళ్ళి అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆ మహిళ గట్టిగా కేకలు వేయడంతో వెంటనే హమీద్ అక్కడి నుం చి పారిపోయాడు. మహిళా ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీవి చౌదరి తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## స్వచ్ఛతా హి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని ప్రభు త్వ ఏరియా వైద్యశాలలో శనివారం స్వచ్ఛతా హి సేవ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వ్యర్థాలను మున్సిపల్, ఆసుపత్రి పారిశుద్ధ్య సిబ్బందితో తొల గించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అనేది ఒక గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య పరంగా చెత్తరహిత గ్రామాలుగా, పట్టణాలుగా తీర్చిది ద్దుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజ్. డిసి హెచ్ ఇన్ చార్జ్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం, డాక్టర్ వెంకట సుబ్బ య్య, సానిటరీ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ హెల్త్ అసిస్టెంట్ చెన్నకే శవులు, సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల గ్రామంలోని వెచ్చ వెంకట సుబ్బయ్య ఒకటో లైన్లో కూటమి నాయకులు సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, రావికింది సుబ్బరత్నం, జనసేన అధ్యక్షుడు కేతి వెంకట మురళి, గుర్రాల ప్రసాదు, నల్లగుంట్ల మాజీ సర్పంచ్ రామకృష్ణ, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, ప్రతి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు, స్టిక్కర్లు అంటించి ప్రజలకు వివరిస్తున్నారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలపై 7 రోజులలో ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని కవర్ చేసి ప్రజలకు వివరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కొర్ర లక్ష్మి నాయక్, రంగనాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభు త్వం వందరోజుల పాలనకు సంబంధించి ప్రజలకు తెలి యజేయడానికి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన సిఎస్‌పురంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు ప్రారం భించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం పలు హామీలు అమలుచేసినట్లు తెలి పారు. అందులో భాగంగా పింఛన్లు 1000 రూపాయలు పెంచి 4000 రూపాయలు చొప్పున అందిస్తున్నట్లు అంతేకా కుండా ఎన్నికల సమయ కాలంలో నెలకు వెయ్యిచొప్పున మూడునెలలకు మూడువేలు కలిపి అధికారం చేపట్టిన మొదటినెలలో ఏడువేల చొప్పున అందజేసినట్లు ఉపాధ్యా య పోస్టుల భర్తీకి మెగాడియస్సీ నోటిఫికేషన్ ఇచ్చినట్లు భవన నిర్మాణ కార్మికులకు సామాన్యులకు భారం కాకుండా ఉచిత ఇసుకవిధానం, ఉద్యోగులకు ప్రతినెలా ఒకటవతేదీ జీతాలు చెల్లిస్తున్నట్లు పేదలకు కడుపునిండా తక్కువధరకు భోజనం పెట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నాక్యాంటీన్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, పంచాయతీ ఉపసర్పంచ్ పి.నరసయ్య, నాయకులు, సచివాలయం సిబ్బంది, స్థానిక టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చిలకపాడులో పౌష్టికాహార మహోత్సవ వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మం డలంలోని చిలకపాడులో శనివారం ఐసిడిఎస్ వేములపాడు సెక్టార్ ఆధ్వర్య ంలో పౌష్టికాహార మహోత్సవ వేడుకల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనం తరం గర్భవతులు, బాలింతలకు పౌష్టికా హారంపై ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మా వతి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో వేములపాడు హాస్పిటల్ సూ పర్వైజర్, బి.శేషారావు, ఏఎన్ఎం సుభాషి ని, అంగన్వాడీ కార్యకర్తలు పి. శ్రీదేవి, శోభారాణి, ఆశ వర్కర్లు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐను సన్మానించిన యారవ శ్రీను



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ టి.కిషోర్ బాబును టిడిపి యువ నాయకులు యారవ శ్రీని వాసులు కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో బాగా పని చేసి మంచి పేరు ప్రతిష్టలు సంపాదిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ గౌస్ బాషా, తెలుగు రైతు మండల అధ్యక్షులు మన్నం రమణయ్య, ఆర్ఆర్ రఫీ, కావేరి రసూల్, మండ్లా రమణయ్య, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, శేషం మోషే తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: కోటపాటి జనార్దన్



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల పాలనలో అనేక సంస్కరణలు, విప త్తులను ఎదుర్కోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు అపార అనుభవం తోడ్పడిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం వందరోజుల పండుగ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేసి ఇంటింటికి స్టిక్కర్లను అంతకించాలని శనివారం పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాల యంలో పంచాయతీ అధికారులు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్దన్ రా వు మాట్లాడుతూ ప్రతి సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు సమన్వయంతో ప్రతి ఇంటింటికి వెళ్లి టిడిపి కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరించాలన్నారు. ప్రజల ఆకాంక్షలు అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచే స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి శ్రీనివా సులు, పంచాయతీ కార్యదర్శి వి. బ్రహ్మానందరెడ్డి, టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు,పువ్వాడి వెంకటే శ్వర్లు (బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు,యిర్రి కోటిరెడ్డి, షేక్.ఖాజా రంతుల్లా, కోటపాటి నరసింహారావు, గల్లా చెన్నయ్య, కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, ఆర్ఆర్ రఫీ, పిడుగు శ్రీను, కావేరి రసూల్, సచి వాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.